# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :333 (కాంప్లిమెంటరీ కాపీ) శనివారం 10 ఆగస్టు 2024 పేజీలు : 12

Digital Edition


# తెలంగాణ.. ఫ్యూచర్ స్టేట్

## మన లక్ష్యం సూచించే ట్యాగ్ లైన్ ఖరారు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**ప్రజా గొంతుక డెస్క్**



ఇకపై మన తెలంగాణ రాష్ట్రాన్ని.. తెలంగాణ ఫ్యూచర్ స్టేట్ అని పిలుద్దామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రం "ది ఫ్యూచర్ స్టేట్"కు పర్యాయపదంగా నిలుస్తుందని సీఎం ప్రకటించారు.కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్‌టేబుల్‌లో టెక్ యునికార్న్ సీఈఓలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. ఐటీ యూనికార్న్ ప్రతినిధులందరూ తెలంగాణకు రావాలని ఆహ్వానించారు. 'మీ భవిష్యత్తును ఆవిష్కరించుకొండి. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం" అని పిలుపునిచ్చారు. 'ఇప్పటి వరకు మేము న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, టెక్సాస్‌లో పర్యటించాం. ఇప్పుడు కాలిఫోర్నియాలో ఉన్నాం. అమెరికాలో ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేక లక్ష్యం.. ఆ లక్ష్యాన్ని సూచించే నినాదం ఉంది. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ స్టేట్ నినాదం. టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారు. కాలిఫోర్నియాకు యురేకా అనే నినాదం ఉంది. అయితే మన ఇండియాలోని రాష్టాలకు ఇటువంటి ప్రత్యేక నినాదాలేమీ లేవు. ఇప్పటినుంచి మన తెలంగాణ రాష్ట్రానికి అటువంటి ఒక లక్ష్య నినాదాన్ని ట్యాగ్ లైన్ గా పెట్టుకుందాం. ఇకపై మన రాష్ట్రాన్ని తెలంగాణ ఫ్యూచర్ స్టేట్?.. అని పిలుద్దాం..' అని సీఎం ప్రకటించారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్? బాబు గారు అన్నారు. పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను తమ ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యునికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు స్వయంగా హైదరాబాద్‌ను సందర్శించాలని మంత్రి ఆహ్వానించారు. అక్కడ పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సదుపాయాలను పరిశీలించాలని కోరారు.

# కేటీఆర్ కు డిప్యూటీ సీఎం కౌంటర్

**ప్రజా గొంతుక డెస్క్**

సుంకిశాల ప్రాజెక్టు విషయంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. సుంకిశాలకు సంబంధించిన ఘటనలో పొరపాటును ఒప్పుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎదురుదాడి చేయడం సరికాదన్నారు.సుంకిశాల ఘటనతో కృష్ణా నదిపై బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల నాణ్యతపై చేయిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే కాళేశ్వరం సుంకిశాల ప్రాజెక్టులను నిర్మించారు. నీళ్లు రాకుండానే కాళేశ్వరం కృంగిపోయింది. నీళ్లు వచ్చిన తర్వాత సుంకిశాల ప్రాజెక్టు మునిగిందని భట్టి విక్రమార్క ఆరోపించారు.మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు అక్కడ కట్టడం సరికాదని కాంగ్రెస్ ముందే చెప్పిన వినకుండా.. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందని.. ఫలితం ఏంటో ఇప్పుడు అందరం చూస్తున్నామన్నారు. ఇంజనీర్లు చెప్పింది కాదని కేసీఆర్ సొంత నిర్ణయాలు తీసుకొని కాళేశ్వరం కట్టడం వల్లే కుంగుబాటుకు కారణమైంది అని డిప్యూటీ సీఎం భట్టి పేర్కొన్నారు.



# అడోబి సీఈవో తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**ప్రజా గొంతుక డెస్క్**



ప్రఖ్యాత అడోబి సిస్టమ్స్ సీఈవో శంతను నారాయణ్ గారితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు భేటీ అయ్యారు. ఫ్యూచర్ స్టేట్ తెలంగాణకు పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తోన్న ముఖ్యమంత్రి గారు ప్రస్తుతం కాలిఫోర్నియాలో పలువురు గ్లోబల్ బిజినెస్ లీడర్లలో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. అడోబీ సీఈవోతో సమావేశంలో సీఎం తోపాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ స్థాపన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు తదితర ప్రణాళికలపై ఆసక్తి కనబర్చిన శంతను నారాయణ్ గారు ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావడానికి అంగీకరించారు.స్ఫూర్తిదాయకమై వ్యక్తి, సిలికాన్ వ్యాలీలో అత్యంత గౌరవనీయులైన టెక్ విజనరీ శంతను నారాయణ్ గారిని కలవడం భావోద్వేగమైన అనుభూతి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచానికి హైదరాబాద్ అందించిన ప్రసిద్దుల్లో ఒకరు శాంతను నారాయణ అని సీఎం పేర్కొన్నారు.

# గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**



నిజామాబాద్ నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి నరేందర్ నివాసంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. తనిఖీల్లో భారీగా నగదు, బంగారం గుర్తించినట్లు సమాచారం. శుక్రవారం ఉదయం 5గంటల నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. తనిఖీల్లో రూ.6.07 కోట్ల విలువ చేసే అక్రమాస్తులను ఏసీబీ గుర్తించింది. అక్రమాస్తులు కలిగి ఉన్నాడనే సమాచారంతో నిజామాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులు నరేందర్ ఇంట్లో సోదాలు జరిపారు. ఇంటితో పాటు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, కోటగల్లి, నిర్మల్‌లోని ఆయన బంధువుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. వినాయక్‌నగర్‌లోని అశోక టవర్‌లో ఉన్న నరేందర్ ఇంట్లో ఏకంగా రూ.2.93 కోట్ల నగదు గుర్తించారు. అలాగే ఆయన భార్య బ్యాంకు ఖాతాలో రూ.1.10 కోట్ల నగదు, 51తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. రూ.1.98 కోట్లు విలువ చేసే 17 స్థిరాస్తులను గుర్తించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం నరేందర్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయని ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు. ఈ దాడుల్లో నాలుగు బృందాలు పాల్గొన్నాయని పేర్కొన్నారు.

# మహ్మద్ సిరాజ్ కు తెలంగాణ ప్రభుత్వం నజరానా

**ప్రజా గొంతుక డెస్క్**

టీ20 వరల్డ్ కప్ 2024 గెలిచిన భారత జట్టులోని సభ్యుడు మహ్మద్ సిరాజ్కు తెలంగాణ ప్రభుత్వం నజరానా ప్రకటించింది. సిరాజ్కు జూబ్లీ హిల్స్ లో 600 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సిరాజ్తో పాటు బాక్సర్ నిఖత్ జరీన్, షూటర్ ఈషా సింగ్లకు కూడా తెలంగాణ ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించింది. ఈ ముగ్గురికి ఇంటి స్థలంతో పాటు గ్రూప్-1 స్థాయి (డీఎస్పీ) ఉద్యోగం కూడా ఆఫర్ చేసింది. సిరాజ్, నిఖత్ జరీన్, ఈషా సింగ్ వేర్వేరు క్రీడల్లో అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటి తెలంగాణ కీర్తి ప్రతిష్టలను పెంచారు.




# కూటమి ప్రభుత్వ పాలన కాదు.. రెడ్ బుక్ పాలన

**ప్రజా గొంతుక డెస్క్**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనకాదు.. రెడ్ బుక్ పాలన చేస్తున్నారని వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు . ఏపీలో లా అండ్ ఆర్డర్ నాశనం చేస్తున్నారు. ఏపీలో జరుగుతున్న హత్యల్లో చంద్రబాబు, లోకేష్ ను ముద్దాయిలుగా చేర్చాలన్నారు. కేవలం ఆధిపత్యం కోసమే దాడులకు తెగబడుతున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. కావాలనే భయానక వాతావరణం సృష్టిస్తున్నారని.. ఇదెక్కడి పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైఎస్ జగన్ సీతారామపురంలో టీడీపీ గూండాల దాడితో హత్యకు గురైన సుబ్బారాయుడు కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ క్రమంలో వారి కుటుంబానికి వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం, వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ..'రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది. మారణహోమం సృష్టించే పాలన చేస్తున్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన అమలు చేస్తున్నారు. ఉళ్లలో ఆధిపత్యం కోసం వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ నాశనం చేస్తున్నారు. పోలింగ్ బూత్లో ఏజెంట్గా కూర్చున్నాడని చంపేశారు. పోలీసుల సమక్షంలోనే పెద్దసుబ్బారాయుడిని చంపేశారు. సుబ్బారాయుడి భార్యపై కూడా దాడి చేశారు. పోలీసుల ఎదుటే నిందితులు ఉన్నా ఎందుకు పట్టుకోలేదు?. నిందితులు పారిపోవడానికి పోలీసులు సహకరించారు అని ఆరోపించారు.

## చదువులను శ్రద్ధతో ప్రారంభించడంలో ప్లే స్కూల్స్ ఉపయోగపడతాయి

ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ..
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ గాయత్రి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "ఫన్ స్టోన్" ప్లే స్కూల్ ను శుక్రవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ప్లే స్కూల్స్ చదువులను ఇష్టంగా ప్రారంభించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, సమ్మయ్య నేత, క్రిష్ణ, మాధవ రెడ్డి, శ్రీదేవి రెడ్డి, విజయ్ హరీష్, అచ్యుత వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కరువు బత్యాన్ని తక్షణమే విడుదల చేయాలి . టీఎస్ యుటిఎఫ్.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండలంలోని వివిధ పాఠశాలలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( టి ఎస్ యుటిఎఫ్)సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి పెరమళ్ళ వెంకటేశం మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నాలుగు విడతల కరువు భత్యాన్ని తక్షణం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్స్, జిపిఎఫ్, సరెండర్ లీవ్ బిల్స్ ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. నియామకం అయినప్పటి నుండి 12సంవత్సరాలుగా ఒకే చోట పనిచేస్తున్న మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు తక్షణం బదిలీలు చేపట్టాలని, తక్కువ వేతనానికి పనిచేస్తున్న కేజీబీవీ లోని ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కన్వీనర్ పుట్టల శ్యామ్ కుమార్, మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి భూతం సైదులు, మండల కార్యవర్గ సభ్యులు మహేశ్వరం సురేష్ పాల్గొన్నారు.

## కొరటికల్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
ప్రజా గొంతుక , యాదాద్రి ( ఆత్మకూరు )

ఆత్మకూరు మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నరేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ వున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు . సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గిరి ఫీల్డ్ అసిస్టెంట్ దంతూరి సుమలత ,తండ శ్రీశైలం, ఆశా కార్యకర్తలు హేమలత , శశిరేఖ , అంగన్వాడి టీచర్ విజయ లక్ష్మి , సంఘ బంధం అధ్యక్షురాలు మొలుగు లక్ష్మీ , వి బి కే లు రాజు , నాగరాణి , గ్రామ పంచాయతీ సిబ్బంది అంజయ్య , చంద్రయ్య , దామోదర్ , కిష్టయ్య , నర్సయ్య , గ్రామ ప్రజలు చామకూర నారాయణ , చామకూర నర్సయ్య , చిన్న ఇస్తారి తదితరులు పాల్గొన్నారు

## కుందారంలో ఒక కోటి 56 లక్షల రూపాయలతో నూతన ఆరోగ్య కేంద్రం

ప్రారంభోత్సవం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం జైపూర్ మండలం కుందారం గ్రామంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి1కోటి 56 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించినారుఅనంతరం ఆరోగ్య కేంద్రం ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటినారుఅనంతరం ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ నేను ఎంపీగా ఉన్నప్పుడు ఇక్కడ ఆసుపత్రి కావాలని నన్ను కోరినారు విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఈ ప్రాంతంలో నాలుగు బోర్లు వేయడం జరిగింది. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలతో నిర్మించడమైనది ఇంకా అదనపు స్టాపు కావాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినారుత్వరలో చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిని కూడా 100 పడకల ఆసుపత్రి గా మార్చనున్నామని చెన్నూరులో ఏదైనా అత్యవసర చికిత్స కావాలి అంటే ఇక్కడి వైద్యులు మంచిర్యాల ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు చెన్నూరు లోనే పూర్తి వైద్యం అందేలా డాక్టర్లు అందుబాటులో ఉండాలి అని ప్రభుత్వ ఆసుపత్రుల్లోఅన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం ఆసుపత్రిలోకి వచ్చే పేషంట్లతో లవ్ అండ్ ఎఫెక్షన్తో డాక్టర్లు పనిచేయాలి ప్రైవేటు ఆసుపత్రిలో 30 నుంచి 40% అధిక బిల్లులు వేస్తున్నారు మా ప్రభుత్వం వచ్చాక 7వేల మంది స్టాఫ్ నర్సులను రిక్రూట్ చేసాము. ఇంకా రిక్రూట్ మెంట్ చేసి అన్ని ఆసుపత్రులలో స్టాఫ్ ను భర్తీ చేస్తాము. అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత డాక్టర్లు అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ లెజెండరీ అవార్డుకు ఎంపికైన గ్రామీణ వైద్యుడు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



ప్రముఖ సేవా సంస్థ అయిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని పలు రంగాల్లో సేవలందించిన ప్రతిభావంతులకు ఈనెల10 న లెజెండరీ అవార్డులు ప్రధానం చేయనున్నారు ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు తెలంగాణ ఉద్యమ కళాకారుడు నలువాల రాము తాను చేసిన సేవలకు గాను ఎన్టీఆర్ లెజెండరీ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సరోజనమ్మ తెలిపారు ఈనెల 10వ తేదీ రోజున హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రముఖులు మరియు విశిష్ట అతిథుల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు ఈ అవార్డుకు ఎంపికైనందుకు గ్రామీణ వైద్యుడు తెలంగాణ ఉద్యమకళాకారుడు నలువాల రామును గ్రామీణ వైద్యులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు రామును అభినందించారుఈ సందర్భంగా రాము మాట్లాడుతూ అవార్డుకు ఎంపిక చేసినందుకు ఫౌండర్ ప్రెసిడెంట్, అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ ఎస్ సరోజనమ్మకు నలువాల రాము కృతజ్ఞతలు తెలిపారు

## స్వచ్ఛతనం - పచ్చదనం కార్యక్రమంలో సొంటిరెడ్డి పున్నారెడ్డి.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి స్వచ్ఛతనం పచ్చదనం అనే కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవం లాంటి కార్యక్రమాలు విద్యార్థులకు పరిశుభ్రమైనటువంటి ఆరోగ్య జీవన విధానానికి ఎంతగానో తోడ్పడతాయని సదుద్దేశంతో విద్యార్థులకు వీటి పట్ల అవగాహన పెంచే విధంగా నేడు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం లోని ఎస్ .పి. ఆర్ గ్లోబల్ స్కూల్ నందు జిహెచ్ఎంసి అధికారులు నిర్వహిస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేసి ప్రాక్టికల్ గా వారికి మన పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో కళ్ళ కట్టేలా చూపించిన ఎస్ .పి .ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి.

## ఉత్తమ జర్నలిస్ట్ గా సేవారత్న అవార్డు అందుకున్న గుర్రాల నాగరాజు

అవార్డు అందజేసిన బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న – హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)




యాదాద్రి భువనగిరి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా మీడియా వృత్తిలో జర్నలిస్ట్ గా కొనసాగుతూ పలు ప్రింట్,అండ్ ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సంస్థల్లో పని చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలపై పలు ప్రత్యేక కథనాలు రాస్తూ , సామాజికంగా, రాజకీయంగా ప్రజలను, యువతని చైతన్య పరుస్తు సేవలు అందిస్తున్నందుకు గాను యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు కి ఉత్తమ జర్నలిస్ట్ గా సేవారత్న అవార్డు (పురస్కారం) లభించింది. ఈ అవార్డు ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్, ఎస్ జే అర్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని చిక్కడపల్లిలో త్యాగరాయ కళాభవనంలో బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న, హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందనీ , నిజానికి జర్నలిజం వృత్తి అంటేనే కత్తిమీద సాములాంటిదని ఎన్నో ఒడిదోడుకులను నిత్యం ఎదుర్కొంటూ వార్తలు రాయాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు, జర్నలిస్ట్ అంటేనే సరైన వేతనం లేని కలం కార్మికులు వారికి ఇలాంటి అవార్డులతో అయిన గుర్తింపు ఇవ్వడం మా లాంటి ఎందరో జర్నలిస్టుల పనికి దక్కిన గౌరవంగా భావిస్తున్నాను అని అన్నారు. మీడియా రంగ ప్రయాణంలో గతంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలైన న్యూస్ టివి 99, ఎస్ ఎస్ సి న్యూస్ ఛానెల్ , ఎస్ 10, ఇండియన్ హెరాల్డ్,కానుక దినపత్రిక, సామాజిక తెలంగాణ పత్రికలలో ప్రజా సమస్యలపై నిరంతర వార్త రచన ,పలు ప్రత్యేక కథనాలు రాశానని ప్రస్తుతం క్యూ న్యూస్ , శనార్తి తెలంగాణ పత్రికలో కూడా పని చేస్తూ ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్థానని అన్నారు. ఈ అవార్డులు అందించిన ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ గాయకురాలు లక్ష్మి ప్రసన్న,ఎస్ జే అర్ ఫౌండేషన్ చైర్మన్ లు సినీ నిర్మాతలు సామ శ్రీధర్ గుప్తా,సర్దార్ పంజాల వెంకటేశ్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగాపురం పద్మ,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి,ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ శానుర్ బాబా,తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం కు నాణ్యమైన బియ్యం అందించాలి

ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం//హాలియా// నల్లగొండ జిల్లా




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానిక హాలియా మండల కేంద్రం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పరిశీలన చేయడం జరిగింది. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హాలియా మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పలు విద్యాసంస్థలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంకు నాణ్యమైన బియ్యం రాక ఏజెన్సీలో వండుతున్న అన్నం ఇబ్బందులుగా మారుతున్నాయని విద్యార్థులు తినకుండా ఉపవాసం ఉండి విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. విద్యార్థులు ఉదయం తినితినగా పాఠశాలకు చేరుకుంటే మధ్యాహ్న భోజనం కూడా నాసిరకంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు లోనైతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యత మైన బియ్యాన్ని అందించాలని అధికారులను డిమాండ్ చేశారు. అదేవిదంగా,హాస్టల్లో ఉండి చదువుకుంటున్న నిరుపేద కుటుంబ విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడువుస్తున్నా నేటి వరకు నోట్ పుస్తకాలు బట్టలు,దుప్పట్లు సంక్షేమ వసతి గృహాలలో ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను విద్యార్థులు తాటికమ్మలపై రాయలనా అని ప్రశ్నించారు,రాష్ట్రంలో కరువు విలయా తాండవం చేస్తుంటే వ్యవసాయానికి పెట్టుబడి లేక నిరుపేద కుంటుబాలు ఇబ్బందులు పడుతూ తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని పిల్లలను తీసుకొని ప్రభుత్వ పాఠశాలలలో తీసుకువస్తుంటే తల్లిదండ్రులను విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆపి వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. అదేవిదంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సంక్షేమ హాస్టల్స్ లో సుమారు 10200 మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని. తక్షణమే నల్లగొండ జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి అన్ని ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మంచి బియ్యం,నోటు పుస్తకాలు,బట్టలు, దుప్పట్లు పంపిణీ చేసే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులను పట్టించుకోకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వాన్ని పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల కమిటీ సభ్యులు వర్షిత్,జానీ,అంజలి అఖిల్ మహేష్,అరవింద్, ఆంజనేయులు, మహేందర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిజిల్ డిలైట్ కేఫ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా...శ్రీరాములు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 09 చిక్కిరి.శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ పరిధిలోని ఎంవిఎస్ఆర్ కాలేజ్ దగ్గర ఈరోజు నూతనంగా నిర్మించిన సిజిల్ డిలైట్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ రిబ్బన్ కట్ చేసి కేఫ్ ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా శ్రీరాములు యాజమాన్యానికి, శ్రీనివాస్ నాయక్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, మాజీ బిజెపి అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి , రవికాంత్ గౌడ్, తోట అరేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, గడ్డం శ్రీకాంత్ రెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిరలో రెడ్డి గార్డెన్స్ లో జరిగే చిదిరాల సత్యనారాయణ కుమారుడి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన మధిర పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల ఎస్సీ సెల్ అధ్యక్షడు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ, షేక్ జహంగీర్.. ఐలూరి సత్యనారాయణ రెడ్డి వంగవీడు మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు ఓబుల లక్ష్మారెడ్డి తలుపుల వెంకటేశ్వర్లు బిట్రా ఉద్దండయ్య పగిడిపల్లి డేవిడ్ ఆదిములం శ్రీనివాసరావు జింకల కోటేశ్వరరావు మైలవరపు చక్రి రామారావు మొదలగు వారు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## రామకృష్ణాపూర్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పాలాభిషేకం



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో శుక్రవారం బిజెపి పట్టణ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపుమేరకు రాష్ట్ర జిల్లా అధ్యక్షుల సూచన మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల సందర్భంగా రామాలయంలో చౌరస్తాలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి శుభ్రం చేసి విగ్రహానికి పాలాభిషేకం పుష్పాంజలి బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారుఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా పట్టణ కన్వీనర్ కట్ట ఈశ్వర చారి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుమూల పోశం. బిజెపి 11వ కౌన్సిలర్ గడ్డం సంపత్. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ముద్దసాని శ్రీనివాస్. వైద్య శ్రీనివాస్. బిజెపి పట్టణ కార్యదర్శి జీడి ప్రభాకర్. బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోషం నాయక్. సీనియర్ నాయకులు ఊరగొండ తిరుపతి .కుమ్మరి మల్లయ్య. మోత్కూరు దేవేందర్. ఈదునూరి రంజిత్. ఆడెపు చంద్రమోహన్. మామిడాల రాజయ్య. కొండా రాజబాబు. తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే డ్రై డే

### ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమములో భాగంగా శుక్రవారం రోజున పట్టణములో అన్ని వార్డులలో ఎస్.ఎచ్.జీ సభ్యులు,వార్డ్ ఆఫీసర్లు, ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం నిర్వహించి నీరు నిలువకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.అన్ని ప్రభుత్వ సంస్థలలో పరిసరాలను శుభ్రం చేస్తూ, శిధిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి నోటీసులు ఇచ్చారని, వనమహోత్సవం లో భాగంగా డివైడర్ మధ్యలో మరియు ఐలాపూర్ రోడ్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, గౌరవ వార్డు కౌన్సిలర్సు, టీ.పి.ఓ ప్రవీణ్, ఏ .ఈ లు అరుణ్ కుమార్, తిరుపతి, లక్ష్మి మరియు టి.పి.ఎస్ రమ్య , వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, అర్ పి లు, మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అఖిల భారతీయ యువజన కాంగ్రెస్ 64 వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




కోరుట్ల పట్టణంలో అఖిల భారతీయ యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటి చైర్మెన్ శివసేన రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశానుసారం జువ్వాడి కృష్ణా రావు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి చేతుల మిధిగా యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు.అనంతరం కాంగ్రెస్ నాయకులందరూ స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రిజ్వాన్ కోరుట్ల మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సైదు గంగాధర్,యువజన కాంగ్రెస్ నాయకులు అజయ్, హరీష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాయం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా హనుమాన్ టెంపుల్ వద్ద జెండా ఎగరవేసి కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి బైక్ ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ కూడలి లో ఉన్నటువంటి కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి ఆదివాసీ జేఏసీ సంఘాలతో ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాలు జరుపుకున్నారు,పినపాక నియోజకవర్గం ప్రజలందరికీ ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1994 ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా ప్రకటించడం జరిగింది అని అన్నారు. కార్యక్రమం అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి సురక్ష బస్టాండ్ మీదుగా ర్యాలీగా బయలుదేరారు.ఇంత గొప్ప కార్యక్రమాన్ని జరుపుకున్నందుకు ఆదివాసి సంఘాల నాయకులకు ప్రజలకు ఉద్యోగ సంఘాల నాయకులకు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పచ్చదనం పరిశుభ్రత మన అందరి బాధ్యత

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా అసలైన తహసీల్దార్ రాజు కుమార్, ఎస్సై మహేందర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని శ్రీ వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు కళాశాల ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రాజకుమార్, ఎస్సై మహేందర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు కళాశాల ప్రాంగణంలో అందరితో కలిసి మొక్కలు నాటారు అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడి, కాలుష్య నివారణ తగ్గించాలంటే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఖాళీ స్థలంలో మొక్కలను నాటాలని అవి పెద్ద పెరిగి చెట్లుగా మారేంతవరకు బాధ్యత తీసుకోవాలని అన్నారు అడవుల శాతం తగ్గడం వలన నేడు ఆక్సిజన్ కొనవలసిన పరిస్థితి ఏర్పడిందని అందుకే చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడడం వలన నివారణ తగ్గించవచ్చని, చెట్ల వలన ఆక్సిజన్ ఉచితంగా లభిస్తుందని అన్నారుపచ్చదనం పరిశుభ్రతతో గ్రామాలు కళకళలాడుతూ ఉంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారుఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో వంద మొక్కలను నాటారుఈ కార్యక్రమంలో శ్రీ వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ ఆనందరావు, శ్రీ వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే మధుకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది యాకమ్మ, ఆధ్యాపకులు వెంకన్న, బానోతు రాము, నజీమ, అశోక్, హరిభూషణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## స్వచ్ఛదనం.. పచ్చదనం లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అమ్రాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని అక్కడున్నటువంటి ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి మనల్ని కాపాడుతాయని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ వర్షాకాలంలో నిత్యం ప్రజలు డెంగీ మలేరియా జ్వరాల బారిన పడుతుండడంతో వారి గురించే ప్రతిష్టాత్మకంగా చేపట్టామన్నారు.ప్రజలు అనునిత్యం వారి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఎలాంటి జబ్బున బారిన పడకుండా జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.మల్లేష్ వివిధ శాఖ అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఫోన్ కాల్ కి వెంటనే స్పందించిన పోలీస్ సిబ్బంది



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 09 చిక్కిరి.శ్రీకాంత్

మీర్ పేట్ కార్పోరేషన్ పరిధిలోని 38వ వార్డు దాసరి నారాయణరావు నగర్ కు చెందిన 13 ఏళ్ల బాలుడు అదృశ్యమైన బాలుడు తిరుపతిలో దొరకడం జరిగిన విషయం అందరికి విదితమే ఈ విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మీర్ పేట్ పోలీసులను తక్షణమే ఫోన్లో సంప్రదించి బాలుడి ఆచూకీ త్వరితగతిన తెలుసుకొని క్షేమంగా ఇంటికి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు అనంతరం తల్లిదండ్రులను కూడా ఫోన్లో సంప్రదించికి ధైర్యం చెప్పి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా బాలుడు ఇంటికి తిరిగి వచ్చిన క్రమంలో తమకి అండగా నిలిచిన స్థానిక శాసనసభ్యురాలు ని జిల్లెలగూడ లోని క్యాంప్ కార్యాలయంలో సబితా ఇంద్రారెడ్డిని బాలుడితో సహా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమయంలో వెంట ఉన్న మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ శ్రీ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి , కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ అర్కల కామేష్ రెడ్డి,నాయకులు గోపి యాదవ్, ప్రవీణ్ రెడ్డి ఉన్నారు.

## చర్లలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




చర్ల మండలంలో ఆదివాసీలను, అడవులను, అడవీ సంపదను, భూములను కాపాడుకుందాం ఏఐటిఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జిల్లా నాయకులు గొంది ముయ్యన్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అన్ని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో డప్పు డాన్సులతో బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ తీయడం జరిగింది ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రామారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఏఐటిఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జిల్లా నాయకులు గొంది ముయన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరపాలని అయన అన్నారు.దీనితోపాటు 1994,2004, 2014 కాలాన్ని ఆదివాసీ దశాబ్ద కాలంగా ప్రకటించిందని.మన ఆదివాసీ ఉద్యమ పోరాటాలు కొనసాగాలి.కగార్ పేరుతో కొనసాగే సైనిక దాడులను తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలకు జీవనాధారమైన పోడు భూములను ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఆక్రమణను కొనసాగిస్తూనే ఉన్నది.నేటి బిజెపి ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముసుగులో ఆదివాసీలను అంతమొందించే చర్యలు కూడా భూమి కోసమే.మన భూమి రక్షణ కోసం కొమరం భీమ్,రాంజీ గోండు, బీర్సా ముండా,కోటన్న,బాటన్న,మురళి, గణేష్, నేటి లింగన్న వరకు మన ఆదివాసి హక్కుల కోసం,మన భూముల కోసం సాయిధ తిరుగుబాటు చేశారు.మన ఆదివాసీలు సాధించుకున్న హక్కుల రక్షణకై తుడుం మోతై మోగుదాం.ఆదివాసీలంతా ఐక్యంగా ఒకే వేదిక పైకి వచ్చి సాధించుకున్న హక్కులను కాపాడుకుందాం. దానికి ఆదివాసీ దినోత్సవాన్ని ఒక వేదికగా ఉపయోగించుకుందాం.ఈ కార్యక్రమంలో కారం సురేష్ ఏఐటిఎఫ్ నాయకుడు ఇర్పా రాజేష్.జిల్లా నాయకులు కామ్రేడ్ ముసలి సతీష్. సమ్మక్క. సుందర్.తదితరులు పాల్గొన్నారు.

## నీరజ్ చోప్రా రాబోయే తరాలకు స్ఫూర్తి

చోప్రాను చూసి దేశం గర్విస్తుంది భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలి మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



పారిస్ వేదికగా జరుగుతున్న 33వ ఒలంపిక్స్ లో భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా జావెలిన్ త్రో విభాగంలో 89.45 మీటర్ల దూరం బల్లాన్ని విసిరి విజేతగా నిలిచి కాంస్య పథకం సాధించడం యావత్తు దేశానికి గర్వకారణం అని నాగర్ కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ (టోక్యో)2020,(ప్యారిస్)2024సంవత్సరాలలో వరుసగా రెండు ఒలంపిక్స్ లో బంగారు,కాంస్య పథకాలు సాధించిన నీరజ్ చోప్రా భవిష్యత్ భారత అథ్లెట్లకు ప్రేరణగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.ఒలంపిక్ విజేత చోప్రాను ఆదర్శంగా తీసుకొని దేశ క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఒలంపిక్స్ లో విజేతగా నిలిచి కాంస్య పథకం సాధించడం పట్ల అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## కె.జి.కె.ఎస్.జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య

**ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కె.జి.కె.ఎస్(కల్లుగీత కార్మిక సంఘం)జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడ్ అన్నారు.బోల్లగాని పుల్లయ్య 36వ జయంతి సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో ఆగస్టు 2 న బైక్ ర్యాలీ ఆరంభమై సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి ఆగస్టు 18 వరకు గీతన్నల చైతన్య యాత్ర అమరుల యాదిలో సందర్భంగా జనగామ మండలం పెంబర్తి గ్రామంలో మండల కార్యదర్శి మార్క ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా కె.జి.కె.ఎస్.జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య హాజరై అమరులు అంబాల మల్లయ్య గారి ఫోటోకు పూలమాలవేసి నివాళులఆర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మండల సభలు సమావేశాలు జరిపి అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికి తెలుపుతామని కల్లుగీత వృత్తిలో ఉపాధి ప్రత్యన్మయ మార్గాలు ప్రచారం చేస్తూ వేలాది మందికి సామాజిక చైతన్యం కల్పిస్తామన్నారు.అమరులు అంబాల మల్లయ్య గారు1975 ముందు నుండి కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పాటల రూపంలో కళా రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన నాయకుడు అంబాలమల్లయ్య గారి స్ఫూర్తి తో వారి ఆశయాలతో ముందుకు పోతామని అన్నారు.అనంతరం పెంబర్తి నుండి బైకు ర్యాలీగా జనగామ జిల్లా కేంద్రంలోని ఓంసాయి ఫంక్షన్ హాల్లో మండల మహా సభ జరిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తి మీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు వారి సంక్షేమం కోసం ఐదు వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలని,కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు నివారణకు తక్షణమే సేఫ్టీమోకులు సభ్యత్వం ఉన్న రెండు లక్షల 50 వేల కల్లుగీత కార్మికులకు ఉచితంగా అందియాలని,వృత్తిపించన్ 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీతా కార్మికులకు 4000 రూపాయలు ఇవ్వాలని,560 జీవో ప్రకారంగా ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని కోటి వరాల కింద 2003లో అప్పుడు ఉన్న ప్రభుత్వం ఇచ్చిన భూములకు హరిత హారం లో ఈత తాటి ఖజ్జూర జీలుగు చెట్లను నాటి వాటికి బోరు వేసి నీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్,బసవగాని మహేందర్, మార్క ఉపేందర్,అంబాల శ్రీనివాస్, బుషిగంపల సమ్మయ్య,టిసిఎస్ అధ్యక్షులు బైరు బాలరాజు,మాజీ ఎంపిటిసి మూల రవి,మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు, అంబాల శంకరయ్య,అంబాల సంపత్, తాళ్లపల్లి అంజయ్య, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్ గౌడ్,అంబాల రఘునాథ్,అంబాల సత్యనారాయణ, వేణు,అశోకు, బుచ్చి రాములు,బుడిగే యాదగిరి, బుడిగే వెంకటేష్,బైరు రాములు, బైరు రఘునందన్,గోపగాని, మల్లయ్య,గోపగాని పోచయ్య, మద్దెల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ జగదాంబ యాడి... సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మాత్సవానికి విచ్చేసిన శ్రీరాములు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 9 చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులినాగారం గ్రామం తీగలకుంట తండాలో శుక్రవారం బంజరుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ జగదాంబ యాడి మరియు సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బంజారాల అక్క చెల్లెలు అందరిపై అమ్మవారి మరియు సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఉండాలని కోరుకున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ , కొర్ర రాజు, వినోద్ నాయక్, కృష్ణ , రఘు రెడ్డి, హర్య, రమేష్, ఖండయ, రవి, కొర్ర రవి, శ్రీను, గ్రామ వాసులు తదితరులు పాల్గొన్నారు..!

# షరతులు లేకుండా రెండులక్షల ఋణ మాఫీ చేయాలి

రేషన్ కార్డు ప్రామాణికంగా కాదు,పాస్ బుక్ ఉన్న ప్రతి ఒక్క రైతుకు ఋణమాఫీ అమలు చెయ్యాలి
బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:



షరతులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల హామీ రెండులక్షల ఋణ మాఫీ చేయాలని రేషన్ కార్డు ప్రామాణికంగా కాదు,పాస్ బుక్ అన్న ప్రతి ఒక్క రైతుకు ఋణమాఫీ అమలు చెయ్యాలని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం లోనే మొట్టమొదటగా బీజేపీ తలపెట్టిన రచ్చ బండ కార్యక్రమంను బీజేపీ జనగామ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన మండలంలోని గానుగుపహాడ్ గ్రామం లో నిర్వచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,బీజేపీ జనగాం జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశ్మంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతు రైతులకు ఇచ్చిన హామీలతోనే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిందని,వచ్చిన తరువాత వారు నెరవేర్చే హామీలతో వారు ఇచ్చిన హామీలు ఎంత మేరకు సరితూగుతున్నాయి అనే అంశాన్ని వారు ప్రజలతో చర్చించి తెలుసుకున్నారు.బీజేపీ పార్టీ రైతుల పక్షాన నిలిచి వారికి రుణమాఫీ చేసేంత వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వం అర్హులైన రైతులకు అనేక ఆంక్షలు విధించి వంద లో ఒక నలభై మందికి రుణమాఫీ చేస్తు మిగత రైతులకు ఆంక్షల పేరుతో ఎగనామం చేస్తుందని వారు అన్నారు.రేషన్ కార్డు ప్రామాణికంగా కాకుండా భూమి పాసు పుస్తకాలు ప్రామాణికంగా తీసుకుని షరతులు లేకుండా రెండులక్షల ఋణ మాఫీ చేయాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర పార్టీ ఒక హెల్ప్ లైన్ ను జారీ చేసింది.(ఫోన్:9904119119) రైతుల యొక్క సమస్యలు ఏమి ఉన్న హెల్ప్ లైన్ కి ఫోన్ చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్,బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిలు శివరాజ్ యాదవ్,సౌడ రమేష్.జిల్లా కార్యదర్శి మార్క ఉపేందర్ గౌడ్,యువ మోర్చ జిల్లా అధ్యక్షులు జంగా నరసింహ రెడ్డి,గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు రాంకోటీ,యువమోర్చ మాజీ జిల్లా అధ్యక్షులు సానబోయిన. మహిపాల్,కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సరికొండ భాస్కర్ రెడ్డి,నర్మెట మండల అధ్యక్షులు దారావత్ రాజు,జనగామ మండల ప్రధాన కార్యదర్శులు నామాల మహేందర్,మారపాక అనిల్,బండ శ్రీనివాస్,దడిగే రవి,ఎల్లబోయిన రాజేష్,జంపన్న,కుమార్,వెంకటేష్,కనక రెడ్డి,బాల్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ ఉత్కం గణేష్ గౌడ్,యాకయ్య,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహావిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి
అనుముల మండలం (హాలియా మున్సిపాలిటీ )

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలం, పంగావానికుంట తండా లో తండా వాస్తవ్యులు,యస్ పి (అడ్మిన్ అక్టోపస్) మెగావత్ వెంకటేశ్వర్లు నాయక్ కుమారుడు కీర్తిశేషులు దివంగత చంద్ర తేజ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటుతాజా మాజీ సర్పంచ్ దశరథ నాయక్, భాస్కర్ నాయక్, శ్రావణ్ కుమార్ నాయక్, యువ నాయకులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక అడుగు స్వచ్ఛత వైపు - శుభ్రత లేనిదే రక్షణ లేదు "చెట్లే మానవాళికి మనుగడ"

పరిసరాల పరిశుభ్రత చెట్లు నాటి వాటిని పరిరక్షించడం మనందరి భాధ్యత
స్వచ్ఛతనం – పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న
పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
వరంగల్, ఆగస్టు 09 (ప్రజా గొంతుక):



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ రెడ్డిపాలెంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత చెట్లు నాటి, వాటిని పరిరక్షించడం మన అందరి భాధ్యత అని పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు .ఎట్టి పరిస్థితులలో మన ఇంటి చుట్టూ.. పరిసర ప్రాంతాలలో చెత్త ఉన్నట్లయితే తక్షణమే శుభ్రం చేసుకోవడం మన బాధ్యత, అంతే కాకుండా వర్షాకాలం ఈ సీజన్ లో వాతావరణం మార్పుల వలన జలుబు, దగ్గు, జ్వరం, వాంతులు, విరోచనాలు, డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు వస్తూ.. ఉంటాయి. వీటిని రాకుండా మనం జాగ్రత్తలు వహించాలి. పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించాలని గ్రామంలో రోడ్డుపై ర్యాలీగా వీధి బజార్లను, డ్రైనేజీ వ్యవస్థను తిరుగుతూ.. అవగాహన కల్పించారు. పరిశుభ్రతలో భాగంగా ఎప్పటికప్పుడు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని మంచినీటిని వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని, ప్రజలకు తెలియజేశారు. విద్యా నిలయం ఇన్ఫాంట్ జీసస్ పాఠశాలల పిల్లలతో, గ్రామ పెద్దలతో మరియు మున్సిపల్ పారిశుద్ధ సిబ్బందితో గ్రామంలో ర్యాలీ చేసి పచ్చదనం స్వచ్ఛతనం గూర్చి, ఒక అడుగు స్వచ్ఛత వైపు – శుభ్రత లేనిదే రక్షణ లేదు, చెట్లే మనకు ప్రాణవాయువు చెట్లే మానవాళికి మనుగడకు దోహదం అనే నినాదాలు ఇచ్చుకుంటూ వాటి ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారదా, వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానజీ, వరంగల్ డీఈవో వాసంతి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి కొమురె రెడ్డి,15వ డివిజన్ కార్పొరేటర్ ఆకులపెల్లి మనోహర్, కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్ రెడ్డిపాలెం గ్రామ అధ్యక్షుడు మచ్చ భాస్కర్,16వ డివిజన్ అధ్యక్షుడు తుపాకీ సంతోష్, డివిజన్ నాయకులు గోదాసి చిన్న, గొర్రెకుంట గ్రామ అధ్యక్షుడు ల్యాదల్ల సంపత్, మెట్టు నర్సింహా రెడ్డి, వై సుధీర్, చలిమాదుకు కృష్ణా రెడ్డి, ఎరువా వెంకట రెడ్డీ, శివ, మొగిలిచర్ల గ్రామ ఉపాధ్యక్షుడు పత్తిపాక తిరుపతి, సీనియర్ నాయకులు కర్ర కుమారస్వామి, కొత్తపెల్లి స్వామి, కోదండపాణి, యాల్ నవీన్, ఇంద మనోజ్ పోలబోయిన శివ కుమార్, కర్రు కుమారస్వామి, బేజ్జల వేంకటేశ్వర్లు, కార్యక్రమ స్పెషల్ ఆఫీసర్ ఎండీ ఖాజా షరీఫ్, వార్డ్ ఆఫీసర్ నూర్జహాన్, ఉపాధ్యాయ సిబ్బంది, మెప్మా ఆర్పీ లు, సిఓ లు, సిఎ లు సిబ్బంది, అర్బన్ మలేరియా సిబ్బంది, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, విద్యా కమిటీ చైర్మన్ లు, స్థానిక గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కను నాటి పరిశుభ్రతను పాటించాలి

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులకు దూరంగా ఉంటూ ఆరోగ్యాలను కాపాడుకోవాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 45వ వార్డులోని అంగన్వాడి సెంటర్లో మొక్కలు నాటి ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. మొక్కలే మానవ మనుగడకు మూలమని ప్రతి ఇంటికి 6 మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి తమ ఇంటిలో నిల్వ ఉన్న నీరు చెత్తాచెదారని తొలగించుకోవాలన్నారు. నిలువ నీటిలో దోమలు పెరిగి వ్యాధులు సంభవించే అవకాశం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం వార్డులో మొక్కలు పంపిణీ చేసి సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి విజయ, అంగన్వాడి టీచర్ మల్లిక, వార్డు ఇంచార్జ్ భిక్షం తదితరులు ఉన్నారు.



# ఆశాలను వేధింపులకు గురి చేసిన సూపర్ వైజర్ ను సస్పెండ్ చేయాలి.

జిల్లా కలెక్టరేట్ లో ఆందోళన చేపట్టిన ఆశాలు.
జిల్లా డి యం %ద% హెచ్ ఓ .కి వినతిపత్రం




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆశ వర్కర్లను వేధింపులకు గురి చేసి, అసభ్యపదజాలంతో తిట్టిన షంషీర్ నగర్ యుపిఎచ్సి సూపర్వైజర్ ను విధుల నుంచి తొలగించాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశాలు ఆందోళన చేపట్టినారు చేపట్టడం జిల్లా డీఎంహెచ్ఓ కి వినతిపత్రం అందజేసినారు డీ.ఎం.హెచ్ఓ మాట్లాడుతూ షంషేర్ నగర్ పీహెచ్.సి ఘటనపై పూర్తి విచారణ చేసి బాధ్యుల పైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినారు ఈ సందర్భంగా సీఐటీయూసీ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ. ఆశా వర్కర్లను వేధింపులకు గురి చేస్తు,అసభ్యపదజాలంతో తిట్టిన సూపర్ వైజర్ మధు నీ వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని అంతేకాకుండా జిల్లాలో ఆశల పట్ల అధికారుల వేధింపుల ఆపాలని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమ్మక్కకు అధికారులు మెరుగైన వైద్యం అందించాలని, లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని దండేపల్లి మండలం నర్సపూర్ గ్రామంలో రెండు నెలల క్రితం చనిపోయిన ఆశ వర్కర్ తీగల శ్యామల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,శ్యామల కూతురును ఆశా వర్కర్ గా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఎస్ శోభా ఆశ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ .ఆశ వర్కర్లుగా పనిచేసే మేమందరం మహిళలం. మహిళ అని కూడా మమ్మల్ని గుర్తించట్లేదు. ప్రభుత్వం మాతో అన్ని సర్వేలు, అన్ని పనులు చేయించుకుంటుంది.కానీ మాకు కనీస గౌరవం లేదు. మహిళల పట్ల అసభ్య పదజాలంతో మాట్లాడి, చెడు మాటలతో తిట్టిన సూపర్వైజర్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాణి, నీరజ, కవిత, సునీత , సుజాత, నాగుబాయ్, విజయలక్ష్మి తదితరులు ఆశాలు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల కొరకు పాలకులను నిలదీయండి

పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ
ప్రజా గొంతుక ఆగస్టు 9 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి మండలములో రాచన్నగూడెం పంచాయతీలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ములకలపల్లి,అనపరెడ్డిపల్లి సంయుక్త మండల కమిటి కార్యదర్శి కోర్సా రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆగష్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ ప్రజలందరూ తమ హక్కుల రక్షణ కోసం సమైక్యంగా పాలకుల పై పోరాడి రక్షించుకోవాలని,అలాగే ప్రపంచంలోని అనేక దేశాల్లోని ఆదివాసీలు జరిపిన పోరాటాలు ఫలితంగా,ఐక్యరాజ్యసమితి 1994 ఆగష్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరపాలని నిర్ణయించింది.ఇందులో భారత దేశం కూడా భాగస్వామిగా వున్నది. ఆదివాసీల అభివృద్ధికి,సంక్షేమానికి,రక్షణకు కృషి చేయాలని నిర్ణయించింది.భారత్ తో సహా ఏ దేశం కూడా సరిగా అమలు చేయలేదు.మన రాజ్యాంగ కల్పించిన ఆదివాసీ హక్కులను అమలుకు నిరాకిస్తున్నాయి.అదే దారిలో రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయి.ఏ పార్టీ అధికారంలో వున్న ఆదివాసులకు ఆర్థికం,సామాజికంగా,రాజకీయంగా,సాంస్కృతికంగా వెనుక భడే వున్నారు.విద్యా,ఉద్యోగం,ఉపాధి,ఆరోగ్య పరంగా అన్యాయమై పోతున్నారు.పీసా చట్టం,అటివి హక్కుల చట్టం,1/70 రెగ్యు లేషన్ అమలు కావటం లేదు.రాష్ట్రంలో పోడు భూములన్నిటికి పట్టాలు ఇవ్వలేదు.వలస గిరిజన కోయలు మన వారు కాదనే పేరుతో పట్టాలు ఇవ్వలేదు. ఆదివాసీలతో సహ జీవనం జీవిస్తున్న మరి ఇతర పేదలకు కూడా పట్టా ఇవ్వలేదు.12 లక్షల ఎకరాలకు 4 లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా 1.5 లక్షల మందికి 4 లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలిచ్చి కేసిఆర్ ప్రభుత్వం చేతులు దులుపుకున్నది.కొత్తంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీలకు మరియు ఇతర పేదలకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ కోర్సా గణపతి,మాజీ ఎంపీటీసీ మడకం విజయ పద్దం లక్ష్మణరావు మాజీ ఉప సర్పంచ్ వగ్గెల వెంకటేష్ మడకం ఎర్రయ్య పద్దం వెంకటేష్ మీడియం నరేష్,వాడె వెంకటేష్,సోయం రాము,మడకం రమేష్,సోడె అనురాధ సున్నం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీ చైర్మన్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



కెసిఆర్ ప్రభుత్వ హయంలో ప్రజా ప్రతినిధిగా పని చేయడం చాలా ఆనందంగా గర్వంగాసంతృప్తిగా ఉంది.గతం కంటే పల్లెలను చాల అభివృద్ధి చేసుకోగలిగాంమధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ మరియు మండల పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ని బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పనిచేయడం చాలా గర్వంగా ఉందని కెసిఆర్ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో మధిర మండలాన్ని సిసి రోడ్లు డ్రైన్లు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రత్యేక చొరవ చూపడం వల్ల పూర్తిస్థాయిలో పనులు చేసుకోవడం జరిగిందని మేము చేసిన పదవీకాలం చిరస్మరణీయంగా గుర్తుండే విధంగా ఉంటుందని ఇంతటి అవకాశం ఇచ్చిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కి ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మధిర పార్టీ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు రంగిశెట్టి కోటేశ్వరరావు చావా వేణు కోన నరేందర్ రెడ్డి నారాయణ రావు కపిలవాయి జగన్మోహన్ జేవీ రెడ్డి కోటిరెడ్డి మహిళా అధ్యక్షురాలు బోగ్యం ఇందిర పరిస శ్రీను నాగబాబు రాఘవరావు నంబూరి శ్రీను నాగులు మీరా సత్యం గోవింద రాజు కోటేశ్వరరావు మెట్టేల ప్రసాద్ సైదా గుగులోత్ క్రిష్ణ,సర్పంచులు బొగ్గుల పద్మావతి- వీరారెడ్డి కనకపుడి పెద్ద బుచ్చయ్య మొరబోయిన ప్రసాద్ నరసింహారావు లీలావతి వేణు ఎంపీటీసీ లు అడపా వెంకటేశ్వర్లు తదితరబి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు

# స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం చేపట్టిన నెక్కొండ పోలీస్

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోనీ వ్యవసాయ మార్కెట్లో నెక్కొండ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమకి వరంగల్ డిసిపి రవీందర్ , ఏ సి పి రవి కిరణ్, టి పి సి సి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నెక్కొండ సిఐ చంద్రమోహన్ , ఎస్సై మహేందర్ , తహసిల్దార్ రాజ్ కుమార్ , నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ యాడ్లు 500 మొక్కలు నాటారు అనంతరం వరంగల్ డిసిపి రవీందర్ , మాట్లాడుతూ ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యంలు కావాలని మొక్కలు నాటాలని వ్యవసాయ భూములలో ఖాళీ జాగాలున్న ప్రాంతంలో అన్ని ప్రభుత్వ ఆఫీసులో మార్కెట్ యార్డులో అధికారులు రాజకీయ నాయకులు మొక్కలు నాటి వృక్ష సంపద పెంచాలని కోరారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్ , ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు , రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి , మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు ,చల్ల శ్రీపాల్ రెడ్డి ,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘులు , పాఠశాల విద్యార్థులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు




# హిందువుల పై మారణ కాండను నిరసిస్తూ ర్యాలి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ మరియు మండల శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకను మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ దేశంలో హిందువులపై, హిందూ మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను, మారుణకాండను నిరసిస్తూ నిరసన ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోనూరు వీరారెడ్డి, దూడల భిక్షం గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకుని మల్లేష్ యాదవ్, సుర్వి రాజు గౌడ్, భాతరాజు సత్యం, బత్తుల జంగయ్య గౌడ్, ఆలే చిరంజీవి, ఉడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, రాదారపు సత్తయ్య, సంపత్ సుధాకర్ రెడ్డి, దిండు భాస్కర్, పబ్బు వంశీ, పర్లే శ్రీనివాసరెడ్డి, తేలుకుంట్ల శ్రీధర్, నల్ల శివప్రసాద్, వరగంటి భాను ప్రకాష్, గోశిక నరహరి, శ్రీశైలం, రేఖ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాటిన మొక్కలను సంరక్షించాలి వెంకటేశ్వర్లు...




ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు శుక్రవారం మండలంలోని కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంజుల ఎంఈఓ రాము ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోముల యాదగిరి పంచాయతీ కార్యదర్శి జి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# మాంకాలమ్మ ముత్యాలమ్మ గుడి విగ్రహ ప్రతిష్టాపన వాల్ పోస్టర్లు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల పట్టణ కేంద్రంలోని లక్కారం 8,వ వార్డులో మాంకాలమ్మ ముత్యాలమ్మ గుడి విగ్రహ ప్రతిష్టాపన వాల్ పోస్టర్లు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎక్స్ సర్పంచి పాశం సంజయ్ బాబు, గుండెబోని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వన-మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని స్వచ్ఛతనం-పచ్చదనం సందర్భంగా మొక్కలు పంపిణీ చేశారు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుఅదే విధంగా 14,వ వార్డులో పార్క్ కి ప్రహరీ గోడ నిర్మాణం కి శంకుస్థాపన చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో డి ఈ రాములు,స్థానిక కౌన్సిలర్ సంధగల్ల విజయ సతీష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూర్ మండల ప్రజలకు నాగపంచమి శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలో నాగుల పంచమి సందర్భంగా నాగ దేవత కి మాజీ రైతు బంధు జిల్లా డైరెక్టర్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ తో కలిసి తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా యాస కవిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు నాగ పంచమి శుభాకాంక్షలు తెలిపారు . నాగ దేవతని అత్యంత భక్తి భావంతో పూజిస్తే కష్టాలు పోయి శుభాలు జరుగుతాయని అన్నారు . ఈ కార్యక్రమంలో మహిళలు , భక్తులు తదితరులు పాల్గొన్నారు .

## గొర్ల కాపరులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం కెఎల్ఆర్

గత ప్రభుత్వంలో గొర్ల కాపరిలతో డీడీలు కట్టించుకున్న ప్రభుత్వం వాటిని తిరిగి అకౌంట్లోకి వేయించిన కేఎల్ఆర్
కానుక ప్రతినిధి రంగారెడ్డి జిల్లా ఆగస్టు 9







మహేశ్వరం నియోజకవర్గం లో మహేశ్వరం మండలంలోని పలు అమీర్పేట్ మాణికమ్మ గూడెం నాగిరెడ్డిపల్లి పెద్దపులి నాగారం నందిపల్లి కోళ్ల పడకల్ దుబ్బచర్ల పెండ్యాల మహేశ్వరం హర్షగూడ సిగిరిపురం గంగారం తుమ్మలూర్ వివిధ గ్రామాలు ఉన్న గొర్ల కాపరులకు గొర్ల పంపిణీ పథకం కింద గత ప్రభుత్వంలో గొర్లు ఇస్తామని డీడీలు కట్టించుకుని గొర్ల కాపరులను మర్చిపోయిన టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్న కాపరులు కట్టినటువంటి డీడీలను గొర్ల కాపరుల అకౌంట్లో రిఫండ్ చేయడం జరిగింది గొర్ల కాపరులను రైతులను దృష్టిలో పెట్టుకొని మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్ కృషితోటి మహేశ్వర నియోజకవర్గం లో ఉన్న గొర్ల కాపరులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమం మాట ఇస్తే మడమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో రైతులకి రెండు లక్షల రుణమాఫీ శుభవార్తను రైతులు వినబోతున్నారు కెఎల్ఆర్ కృషి వల్లనే మహేశ్వరం నియోజక వర్గం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రజలు విశ్వసిస్తున్నారు

ఇట్లు
ఏ రాజేందర్
అమీర్పేట్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ

## ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తెలంగాణ ముద్దుబిడ్డ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి అయిన కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన సందర్భంగాచౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ ప్రభుత్వ సి ఎచ్ సి హాస్పిటల్లో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పబ్బు రాజు, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, చెన్నగోని అంజయ్య,ఉబ్బు వెంకటయ్య, పాశం సంజయ్ బాబు, కామిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు.ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ 1960లో యువజన కాంగ్రెస్ విభాగాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి ఎంతోమంది యువ నాయకులు చట్టసభల్లోకి ప్రవేశించి వారి యొక్క నైపుణ్యాన్ని దేశ అభివృద్ధికి ఉపయోగించడం జరిగింది. వీరిలో ముఖ్యులు రాజీవ్ గాంధీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాహుల్ గాంధీ తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లాంటివారు ఎంతోమంది యువజన కాంగ్రెస్ పక్షాన పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసినటువంటి వారు ఉన్నారు, కాబట్టి వారి స్ఫూర్తితో భవిష్యత్తులో యువత రాజకీయాల్లోకి ప్రవేశించి రాజకీయాల్లో సమూలమైనటువంటి మార్పులు చేయుటకు కృషి చేయాలని అద్దంకి రవికుమార్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మున్సిపాలిటీ కౌన్సిలర్ మల్లాది వాసు మునుగోటి వెంకటేశ్వరరావు యూత్ కాంగ్రెస్ నాయకులు పోచేపల్లి సురేష్ కనకపుడి గోపాల్ సాలిక సురేష్, మాగంటి జంపయ్య, షేక్ నూర్ మొహమ్మద్ కొంగల సతీష్ పిల్లి శ్రీనివాస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మకంటి హరిబాబు బొర్రా శ్రీనివాస్ దేవి శెట్టి రంగారావు ఎర్రగుంట రమేష్, మెండెం వెంకన్న, ఆదిమూలం శ్రీనివాస్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బాహటం వనజ గట్టీ గుండె మధు మైలవరపు చక్రి మొదలగువారు పాల్గొన్నారు

## ప్రతీ ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల "అప్రమత్తంగా ఉండాలి"



56వ డివిజన్ వడ్డేపల్లి లో స్వచ్ఛధనం పచ్ఛధనం కార్యక్రమంలో పాల్గొని
పరిశుభ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించిన
వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు
వరంగల్, ఆగస్టు 9 (ప్రజా గొంతుక):

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని గోపాల పూర్ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ వద్ద శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛధనం- పచ్ఛధనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు విద్యార్థిలతో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ తమ ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. డివిజన్ లో పారిశుధ్యం పట్ల చిత్తశుద్ధితో ఉండి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. డివిజన్ల లో త్రాగు నీరు సరఫరా కోసం ట్యాంకులను ఏర్పాటు చేయడం క్లోరినేషన్ చేపట్టడం జరిగిందని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణ పట్ల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్, జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాక్డే మున్సిపల్ అధికారులు, కార్మికులు, విద్యార్థిని విద్యార్థినీలు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో దళితుల జనాభా ప్రకారంగా నిధులు కేటాయించాలి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి

కోడి రెక్క రాధిక కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//



కేంద్ర బిజెపి ప్రభుత్వం 2024 -25 బడ్జెట్లో దళితుల గిరిజనుల జనాభా ప్రాతిపదికన బడ్జెట్ నిధులు కేటాయించాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడి రెక్క రాధిక డిమాండ్ చేశారు ఈరోజు లికెవిపిఎస్ వ్యవసాయ కార్మికలిసంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వేములపల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కోడి రెక్క రాధిక మాట్లాడుతూ ఇటీవల సమర్పించిన బడ్జెట్ మరియు 2024 సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టో దళిత సమాజాన్ని పూర్తిగా విస్మరించాయని, ఇది భారత రాజ్యాంగానికి స్పష్టమైన ఉల్లంఘనను ప్రతిబింబిస్తుందని తెలిపారు. సామాజిక అభివృద్ధికి, దళిత సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం తగిన బడ్జెట్‌ను కేటాయించడం లేదని అన్నారు. గత దశాబ్ద కాలంగా బీజేపీ హయాంలో షెడ్యూల్డ్ కులాల బడ్జెట్ ఖర్చులు తగ్గుముఖం పట్టాయని జనాభా నిష్పత్తికి అనుగుణంగా కేటాయింపులు జరగలేదని. జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.నీతి అయోగ్ సిఫార్సులు మరియు ఎస్సీల జనాభా ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు రావాల్సిన కేటాయింపులు దాదాపు 16.2% ఉన్నాయని కానీ పైన పేర్కొన్న షెడ్యూల్డ్ కులాల కోసం అంచనా వేసిన కేటాయింపులు గత 10 సంవత్సరాల బడ్జెట్ అంచనాలలో బడ్జెట్‌లో 11% దాటలేదని ఆవేదన వ్యక్తం చేశారు. షెడ్యూల్డ్ కులాలకు కేటాయింపులు కేవలం అంకెలే కానీ సంక్షేమానికి సరిపడా స్కీమ్‌లకు సరిపడా బడ్జెట్‌తో అందించడం లేదని విమర్శించారు. దీనికి ప్రతిగా, భారతదేశం అంతటా దళిత హక్కుల కోసం వాదించే సంస్థలు దేశవ్యాప్త నిరసనను నిర్వహిస్తున్నాయని తెలిపారు. బడ్జెట్ కేటాయింపులు, వ్యయాలను పెంచాలని, షెడ్యూల్డ్ కులాల సబ్ ప్లాన్ (ఎస్సిఎస్పి)ని జాతీయ స్థాయిలో అమలు చేయాలని, ప్రయివేటు రంగంలో దళితులకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పెంటమల్ల సుకన్య, కోడి రెక్క నిర్మల మంగ కూకుట్ల నరసమ్మ కశీ మల్ల సువార్త కున్నపూరి లక్ష్మి కోడి రెక్క అనూష కల్యూరి అన్విత తదితరులు పాల్గొన్నారు

## నిశాంత్ రెస్టారెంట్ ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 09 చిక్కిరి శ్రీకాంత్






మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో నిశాంత్ రెస్టారెంట్ ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ ప్రారంభించారు

ఈ యొక్క కార్యక్రమంలో... పిఎసిఎస్ చైర్మన్ మంచేపాండు యాదవ్, మాజీ వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శివకుమార్ గౌడ్,బొమ్మ దేవేందర్,రాఘవేందర్, తదితర ముఖ్య నాయకులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## చదువుతోనే ఉన్నత స్థాయి...

కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ సంబరాలు
పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్







కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలచందర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు నిర్వహించినారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆదివాసీలను, అడవులను, అడవీ సంపదను, భూములను కాపాడుకుందామని ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ వేడుకలను పాఠశాల అధ్యాపకులు సమక్షంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవంను మా పాఠశాలలో మొదటి సారిగా సేవాలాల్ మహారాజ్, కొమురం భీం, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం గర్వాంగా ఉందని అన్నారు.ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పాఠశాలలో జరపాలని అధ్యాపకులకు సూచించారు.దీనితోపాటు 1994,2004, 2014 కాలాన్ని ఆదివాసీ దశాబ్ద కాలంగా ప్రభుత్వం ప్రకటించిందని అన్నరు.కగార్ పేరుతో కొనసాగే సైనిక దాడులను తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలకు జీవనాధారమైన పోడు భూములను ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముసుగులో ఆదివాసీలను అంతమొందించే చర్యలు కూడా భూమి కోసమేనని తెలిపారు.భూమి రక్షణ కోసం కొమరం భీమ్ ఆదివాసి హక్కుల కోసం,భూముల కోసం సాయిధ తిరుగుబాటు చేశారు.ఆదివాసీలు సాధించుకున్న హక్కుల రక్షణకై ఆదివాసీలంతా ఐక్యంగా ఒకే వేదిక పైకి వచ్చి సాధించుకున్న హక్కులను కాపాడుకుందామని విద్యార్థులకు సూచనలు చేశారు.ఆదివాసీ దినోత్సవాన్ని ఒక వేదికగా ఉపయోగించుకుందాం.ఆదివాసీల అభివృద్ధికి ప్రాధాన్యం, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి అంటే విద్యార్థులకు చదువుతోనే ఉన్నత స్థాయి సాధ్యం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు గోపాల్,రాజు, చందర్, హరిప్రసాద్, పాండు, మోహన్, బాలమణి, బాల్ రాజు, ఘంటసాల పెంటయ్య, హన్మ్య, బాల్య, పురుషోత్తం, రాజా, రాము, విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభించిన ప్రణవ్

ఎలక్ట్రిక్ బైక్ ల వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చు
రానున్న రోజుల్లో మన ప్రాంతంలో బైక్ ఫ్యాక్టరీ నెలకొల్పే అవకాశం
హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో జెఎస్-ఈ-బైక్స్ ఈవి నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ బైక్ షోరూంను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ శుక్రవారం తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బైక్ ల వాడకం వల్ల అతి ప్రమాదకరమైన కాలుష్యాన్ని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ్ళ ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని... అందువల్ల వాహనదారులు ఎలక్ట్రిక్ బైక్ ల వైపు దృష్టి సారించవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ బైకులను విరివిగా ప్రతి ఒక్కరు వాడినట్లయితే పెట్రోల్ డీజిల్ వంటి ఇబ్బందులు ఉండబోవని... అలాగే ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని నియంత్రించడానికి దోహద పడినట్లు అవుతుందని ప్రణవ్ అన్నారు. రానున్న రోజులలో హుజురాబాద్ ప్రాంతంలోనే ఎలక్ట్రిక్ బైక్ లను తయారు చేసే ఫ్యాక్టరీని నెలకొల్పే అవకాశం ఉన్నట్లు షోరూం నిర్వాహకులు తనకు చెప్పడం జరిగిందని... ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే మన ప్రాంతానికి చెందిన ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభించడానికి ఆస్కారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక్క హుజరాబాద్ ప్రాంతంలోనే ఎలక్ట్రిక్ బైక్ లకు సంబంధించిన ఎనిమిది డీలర్ షిప్ లు ఈ ప్రాంతానికే ఇవ్వబోతున్నట్లు నిర్వాహకులు తెలపడం ఆనందదాయకంగా ఉందని... ప్రస్తుతానికి 8 మోడల్స్ అందుబాటులో ఉన్నట్లు వారు చెప్పారని ఆసక్తికరమైన విషయం ఏమిటంటే నూతన టెక్నాలజీతో రూపొందించబడిన ఈ ఎలక్ట్రి క్ బైకులను ఒకే ఒక చార్జింగ్ తో రికార్డు స్థాయిలో 300 కిలోమీటర్ల వరకు ప్రయాణించే అవకాశం ఉండడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. మన హుజరాబాద్ కు సమీపంలోనే ఉన్నటువంటి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఈ షో రూమ్ కు సంబంధించిన హెడ్ ఆఫీస్ ను నెలకొల్పడం వల్ల అందరికీ ఉపయోగపడుతుందని ప్రణవ్ పేర్కొన్నారు తన చేతుల మీదుగా ఈ షో రూమ్ లో ప్రారంభింప చేయడం పట్ల ప్రొప్రైటర్లు జానీ.. శంకర్..తిరుపతి తదితరులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. జమ్మికుంట లో నెలకొల్పిన ఎలక్ట్రిక్ బైక్ షోరూంను సందర్శించి అందుబాటులో ఉన్న ఎనిమిది మోడల్స్ లలో తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేయడానికి ముందుకు రావలసిందిగా ప్రణవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ స్కూటీ నడిపిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన భూమిపై ఆఫీసర్ల సర్వే



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ ఆఫీసు సమీపంలో ఉన్న సర్వే నం.467లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించిన ఘటనపై అధికారులు కదిలారు. శుక్రవారం జమ్మికుంట తహశీల్దారు జి. రమేష్ బాబు ఆధ్వర్యంలో డివిజన్ డీఐ ఫయాక్ అలీ జమ్మికుంట సర్వేయర్ మనోజ్‌తో పాటు పలువురు సిబ్బంది స్థలాన్ని సర్వే చేయడానికి వెళ్లారు. గత కొద్దిరోజులుగా వివిధ దినపత్రికల్లో వస్తున్న వార్తలతో పాటు పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గుర్రపు మహేందర్‌గౌడ్ తహశీల్దార్‌కు ఈ స్థలంపై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సర్వేకు అధికార యంత్రాంగం వచ్చింది. అధికారులు సర్వేకు ప్రయత్నం చేయగా కొంతమంది ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. దీనితో అధికారులు వారిపై సీరియస్ అయ్యారు. తమ విధులకు ఆటంకం కలిగించవద్దని, ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు వారికి తెలిపారు. ఈ స్థలం విషయంలో మధ్యవర్తిత్వం వహిస్తున్న కొంతమంది వ్యక్తులు తహశీల్దారును కలిసి 10 రోజుల సమయం ఇవ్వాలని, స్థల యజమాని వస్తారని అడిగారు. దాంతో తహశీల్దారు వారికి పది రోజుల సమయం ఇచ్చారు. రెండు రోజుల్లో స్థల యజమానులకు నోటీసులు జారీ చేస్తామని వెల్లడించారు. అధికారులు ఓ వైపు స్థల విషయమై మాట్లాడుతుండగానే కొందరు వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై బూతుపురాణం మొదలుపెట్టారు. ప్రభుత్వ భూమి కబ్జాపై వరుస కథనాలు రాస్తున్న పాత్రికేయులను దూషించడం సరికాదని, వారిని తిట్టడం హేయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ యువ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) ఆగస్టు 9 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వైరా పర్యటనలో భాగంగా పొట్ల నాగేశ్వరరావు మరియు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ కాంగ్రెస్ యువ నాయకులు ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇందులో భాగంగా ముఖ్యంగా రుద్రంపూర్ పంచాయతీలోని పలు సమస్యలు విషయమై మరియు ఎస్ ఆర్ టి కాలనీలో నివసిస్తున్న వారికి ఇండ్ల స్థలం రాకపోవటం వారి సమస్యలను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ కాంగ్రెస్ నాయకులు వాసం పెల్లి వినయ్ కుమార్ ,దేవులపల్లి మల్లేష్ ,శంకువార్, విజయ్, గోవర్ధన్, పాల్గొన్నారు.

## సర్వే నం.467లో పోలీస్ కిష్టన్న విగ్రహం ఏర్పాటు చేయాలి



తహశీల్దారుకు ప్రజాశివసేన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బోళ్ల స్వామి వినతి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ ఆఫీసు సమీపంలో ఉన్న సర్వే నం.467లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించారని, ఆ భూమిని సర్కారు స్వాధీనంలోకి తీసుకోవాలని ప్రజాశివసేన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బోళ్ల స్వామి ముదిరాజ్ కోరారు. 2018లో సదరు సర్వేనం.లోని భూమిని ప్రభుత్వ భూమిగా చూపించారని గుర్తుచేశారు. ఆ 9 గుంటల భూమిని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ ఆఫీసు కానీ పార్క్ కానీ ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ అమరవీరుల చౌక్ గా పిలవబడే సదరు ప్రాంతంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరుడైన పోలీస్ కిష్టన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. ఈ మేరకు స్వామి శుక్రవారం జమ్మికుంట తహశీల్దారు జి.రమేశ్ బాబుకు వినతి పత్రం సమర్పించారు.

## రక్తహీనత తల్లిపాల ప్రాముఖ్యత



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కోయలగూడెం సెక్టార్ పీపల్ పహాడ్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఒకటవ రెండవ సెంటర్లో శుక్రవారం సభను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏసిడిపిఓ సమీరా మీర్జా మరియు సూపర్వైజర్ సువర్ణ పాల్గొని తల్లులకు రక్తహీనత మరియు ఎస్ ఏ ఎం, ఎం ఏ ఎం పిల్లల గురించి తల్లిపాల ప్రాముఖ్యత గురించి మరియు పోషకాహారం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గర్భిణీలు,బాలింతలు మరియు తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్లు బి విజయలక్ష్మి జి అనురాధ అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు


## నకిరేకల్ లో జరిగిన 38 వ నేషనల్ కరాటే పోటీలోకృష్ణవేణి స్కూల్ విద్యార్థుల విజయబేరి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం//హాలియా//నల్లగొండ జిల్లా//

నల్లగొండ జిల్లా 4-8-2024 రోజున నకిరేకల్ లో జరిగిన 38వ నేషనల్ కరాటే పోటీలో విజయం సాధించిన. కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు. 1)బి వాగ్దేవి. బంగారు పథకం %ు%వెండి పథకం .2).యం వైష్ణవి. బంగారు పథకం 3).కే మోక్షిత. బంగారు పథకం 4) ఎస్ శ్రీహిత.వెండి పథకం. 5)యం వాగ్దేవి. వెండి పథకం.6) వై ప్రశాంత్.బంగారు పథకం మరియు వెండి పథకం. 7).పి. ప్రజ్వాల్. బంగారు పథకం.8).కే అచ్చుతానంద. కామస్య పథకం.9).జి.నిఖిల్ తేజ.కామస్య పథకం. 10).కే హరీష్ రెడ్డి. కమస్య పథకం.లు సాధించారు. వీరిని. కృష్ణవేణి స్కూల్. డైరెక్టర్.నిమ్మల లక్ష్మా రెడ్డి.సార్. స్కూల్ ప్రిన్స్ పాల్.రంగారావు మరియు ఉపాధ్యాయ బృందం అందరూ అభినందించారు వీరికి శిక్షణ ఇచ్చింది. మాస్టర్.కే. సైదులు. బ్లాక్ బెల్ట్ 2వ డాన్ డిస్టిక్ జాయింట్ సెక్రెట్టరీ. పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు..



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై అత్మకూరు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉన్నత పాఠశాల ఎస్ఎంసి మాజీ చైర్మన్ వీరసరపు వెంకన్న, మరియు సీనియర్ నాయకులు గట్టు శీను, ఇంజమూరి నరసింహ, ఇంజమూరి నరేష్, గట్టు యాదగిరి, గడ్డమీది చంద్రయ్య,కోరే బీరయ్య ,వనం నరసయ్య తదితరులు చేరారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం తాజా మాజీ సర్పంచ్ జన్నాయకోడెనగేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలొ చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు..

## నేడు జమ్మికుంటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం.



పట్టణ ఏఈ సురేష్ .
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో రెండో శనివారం సందర్భంగా ఉదయం 10:30 నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కె.వి మాచనపల్లి సబ్ స్టేషన్ లో నిర్వహణ పనుల వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. నేడు విద్యుత్తు అంతరాయం ఉండే ప్రాంతాలు మోతుకులగూడెం మారుతి నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ దుర్గా కాలనీ అంబేద్కర్ కాలనీ పాత మార్కెట్ ఏరియా మసీదు ప్రాంతం మాచినపల్లి గ్రామం మోత్కులగూడెం ఇండస్ట్రియల్ ఏరియా లో విద్యుత్ సరఫరా ఉండదని ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.మలిదశ ఉద్యమ కారులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా// నల్లగొండ జిల్లా//

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.హాలీయా పట్టణంశ్రీ లక్ష్మి నరసింహ స్వామీ గార్డెన్స్ నందుఅనుముల మండలం,కొత్తపల్లి గ్రామ వాస్తవ్యులు,ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ పాతనబోయిన సురేష్ - కావేరి వివాహ రిసెప్షన్ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి, వీరితోపాటు కర్ణ కార్తీక్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి శివ, హాలియా డిజె సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చందు,సాయి,అఖిల్, హేమంత్,సంజయ్, కిషోర్, శివ,తదితరులు పాల్గొన్నారు

## వివాహా వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తుప్రాంపేట్ గ్రామ మాజీ సార్పంచ్ అల్మసిపేట క్రిష్ణ కూతురు, దేవలమ్మ నాగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు బొమ్మ మైసయ్య కొడుకు వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బి అర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి వృక్ష సంపదను పెంచుదాం మున్సిపల్ యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి


ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 09




రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో జోరుగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని జ్యోతినగర్'లో వార్డ్ ఇంచార్జ్ దుర్గప్రసాద్ ఆధ్వర్యంలో యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. భవిష్యత్తు తరాల కోసం వృక్ష సంపదను పెంచాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు స్థానిక నాయకులు శేఖర్ అర్చన దీప్తి కాంచన లక్ష్మి సురేఖ వాసు ప్రసాద్ శంకర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## పోచమ్మ తల్లి విగ్రహం నాభిశిల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

ప్రజా గొంతుక/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం



మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో శుక్రవారం పోచమ్మ తల్లి విగ్రహం, నాభిశిల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. బిర్ల ఐలయ్యకు ఆలయ అర్చకులు స్వామివారి ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మాజీ ఎంపీపీ తిరుపతి రెడ్డి,మాజీ ఎంపిటిసి హేమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ యంజాల కళ, మాజీ ఉపసర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంరెడ్డి, రాజు నాయక్, రాజేష్ పైలెట్, కృష్ణారెడ్డి, బేతాళ శ్రీనివాసులు, ప్రవీణ్ యాదవ్, సుధీర్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, జిల్లా మండల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం- పాలడుగు ప్రభావతి.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్గొండ జిల్లా//

ఆగస్టు 9 నాడు దేశ స్వాతంత్రం కోసం ఇచ్చిన పిలుపు క్విట్ ఇండియా స్ఫూర్తితో సేవ్ ఇండియా అంటూ దేశాన్ని కాపాడుకుందాం అని ఐద్వాజిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతిఐద్వా అఖిలభారత కమిటీ పిలుపుమేరకు నల్లగొండ పట్టణంలో క్లాక్ టవర్ సెంటర్లోశుక్రవారం నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం బరితెగించి మహిళల హక్కులను కాలరాస్తూ మహిళలపై దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని అన్నారు.ప్రజా రైతు వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు, దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు.డిజిల్, పెట్రోల్ ,గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేదల నడ్డి విరిచిందని,అన్నారు . బిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశాన్ని మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య చీలికలు తెచ్చిందని ఆరోపించారు.ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, మహిళలకు పారిశ్రామిక కేంద్రాలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ,సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి,శివమ్మ, ప్రసన్న,లక్ష్మి, రాములమ్మ,వెంకటమ్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా,జిన్నారం మండల కేంద్రంలో ఘనంగా 64వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.





ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 09

భారతదేశ ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ 09/08/1960 లో కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంస్థగా భారత దేశ జాతీయ యువజన కాంగ్రెస్ ను ఏర్పాటు చేసి నేటికి 64 సంవత్సరాలు పూర్తి అయింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నేడు జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యనగండ్ల నరేందర్ అధ్యక్షతన యువజన కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల కలిసి మొక్కలను నాటడం జరిగింది. అనంతరం స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## ముగిసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

పాల్గొన్న డీ ఆర్ ఓ కోటేశ్వరరావు, అరుణ, అశోక్
మంగపేట సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ టివిర్ సూరి




మంగపేట // ప్రజా గొంతుక // ఆగష్టు (09): రాష్ట్రం లో ముఖ్యమంత్రి గారు శ్రీ రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన స్వచదనం పచ్చదనం కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో బాగంగ మంగపేట మండల అటవీ శాఖ డివిజన్ ఆఫీస్ నుండి డిఆర్ఓ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కోమటి పెల్లి క్రాస్ రోడ్ నుండి కస్తూర్బా స్కూల్ వరకు బారి ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ లో డి ఆర్ ఓ కోటశ్వర రావు . అరుణ. అశోక్ కుమార్. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మంగపేట టీవీఎస్ సూరి. డాక్టర్ వైశాలి . ఎంపిడిఓ శ్రీకాంత్. డి టి మల్లేశ్వర్. బీట్ ఆఫీసర్స్ ప్రశాంత్ కుమార్ సందీప్ పుణ్య లతా జోష్న శ్రీలత మంగపేట కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ మైల జైరం రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## సీసీ కెమెరాలు,సౌచాలయం ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ ఎం పి పి ఎస్ స్కూల్లో డివిజన్ జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి కళ్యాణి దంపతులు 6.5 లక్షల సొంత నిధులతో సౌచాలయం నిర్మించారు. అదేవిధంగా స్కూలుకు సీసీ కెమెరాలను సమకూర్చారు వాటి ప్రారంభించాడానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, జీడిమెట్ల సిఐ మల్లేష్ లు సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సొంత నిధులతో స్కూల్ లో టాయిలెట్స్ నిర్మించడం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం మంచి సేవా గుణం అన్నారు. ద్వారంపూడి నాగిరెడ్డి కళ్యాణ్ దంపతులను అభినందించారు. అనంతరం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మహిళా ప్రెసిడెంట్ ధర్మిశెట్టి తులసి, డిసిసి ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, సుభాష్ నగర్ ఫేస్ వన్ అధ్యక్షులు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండల ప్రజలు తపాల శాఖ సేవలు ఉపయోగించుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం చర్ల మండలంలో భారతప్రభుత్వం తపాలా శాఖ భద్రాచలం సబ్ డివిజన్ కు చెందిన లింగాపురం బ్రాంచ్ పోస్టు ఆఫీసుకు సంబంధించి డి.సి.డి.పి ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పోస్ట్ ఆఫీస్ లో లభిస్తున్న అన్ని రకాల పి. ఓ.ఎస్.బి ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ సేవల గురించి ఎ.ఎస్.పి ఐ.అశోక్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో తపాలా శాఖ గ్రామ ప్రజల కోసం గ్రామీణ, చిన్న మొత్తాల పొదుపు, సేవింగ్ అకౌంట్, పి పి ఎఫ్, టీడీ, ఎస్.సీ.ఎస్.ఎస్, ఎమ్.ఎస్.ఎస్. సి రింకరింగ్ డిపాజిట్ తో అధిక వడ్డీ అకౌంట్,గ్రామీణ తపాలా జీవిత భీమా ఐపి.ఎల్.ఐ, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్న వారు తపాలా జీవిత భీమా పథకం పిఎల్.ఐ పొందవచ్చని అని చెప్పారు. తక్కువ ప్రీమియం అధిక బోనస్ పొందవచ్చు అని తెలిపారు. ఐపిపిబి ద్వారా జనరల్ ఇన్సూరెన్స్ సంవత్సరానికి రూ.520 ప్రీమియం తో పది లక్షల భీమా, రూ.755 తో 15లక్షల భీమా పొందవచ్చు అని తెలిపారు. ప్రతి తపాలా కార్యాలయాలలో ఈ పథకాలు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. పోస్టల్ సిబ్బంది అందరూ ఈ పదకాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమం లో ఎస్.పి.ఎమ్ రవికుమార్, పీఎ వెంకటేశ్వర్లు ఎంఓ లు అనందగోపాల్, దుర్గాప్రసాద్ పోస్టల్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ని దర్శించుకున్న నీలం మధు

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 09

దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తుందని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కేఎస్ఆర్ కాలనీలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరై స్వామివారిని ఆయన దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించానన్నారు. దేవాలయాల నిర్మాణంతో భక్తిభావం అలవడడంతో పాటు మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సదర్ మల్లేష్, శ్రీనయ్య కాలనీ ప్రెసిడెంట్ భాస్కర్, కాలనీ జనరల్ సెక్రటరీ, మనోరంజన్, వెంకట్ స్వామి, లక్ష్మి నారాయణ, ఫణి భూషణ్, ప్రభాకర్ రెడ్డి, శివమని రెడ్డి, మహిపాల్ రెడ్డి, కాలనీవాసులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు



# ఆదివాసి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు





ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: గిరిజన యువత ఆదివాసి చట్టాలపై అవగాహన కలిగి, గ్రామాలలోని సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆదివాసీ ఐక్య కార్యాచరణ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని యువత గ్రామ గ్రామాన ఆదివాసికి జెండాను ఎగరవేసి భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామం చేరుకున్నారు. అనంతరం గ్రామంలోని ఎస్బిఐ బ్యాంకు నుంచి బయలుదేరి కొమ్ము నృత్యం, గిరిజనుల సాంప్రదాయా నృత్యాలతో, డిజె సౌండ్ లతో మోటార్ సైకిల్ ర్యాలీతో ప్రధాన కూడలి మీదుగా ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్రీడా ప్రాంగణం లో ఏర్పాటుచేసిన బహిరంగ సభ వేదిక వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.సభా ప్రాంగణం వద్ద ఆదివాసి జెండాను ఎగరవేసి కొమరం భీమ్, భీర్సముండా, సోయం గంగులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆదివాసీ ఐక్య కార్యచరణ వేదిక సభ్యులు కుంజా శ్రీను, కొమరం దామోదర్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీల ఐక్యత ఇదేవిధంగా కొనసాగాలని, ఆదివాసీల హక్కులపై చట్టాలపై అవగాహన కలిగి వారి గ్రామాలలో సమస్యల పరిష్కారానికి ఆదివాసి యువత కృషి చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. మద్యపానానికి అలవాటు పడి అనేకమంది ఆదివాసి యువత రోడ్డు ప్రమాదాలకు గురై చిన్న వయసులోనే మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు మార్గంలో నడవకుండా సత్ప్రవర్తనతో మెలగాలని, ఇందుకు వారి తల్లిదండ్రులు కూడా జాగ్రత్త పడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దుమ్ముగూడెం తాసిల్దార్ ఎం. అశోక్ కుమార్ మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో కొమరం భీం విగ్రహ ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పలువురు ఆదివాసీ నాయకులు తాసిల్దార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొమరం దామోదరం, కుంజా శ్రీను, సరియం కోటేశ్వరరావు, జడ్పీటిసి తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి, మర్మం చంద్రయ్య, సోయం కామరాజు, సోందే మల్లు దొర, కనితి రాముడు, తెల్లం హరి, ఏటి ఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు, కారం గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి :: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

గిరిజన చట్టాలను కచ్చితంగా అమలు చేస్తాం.
ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 9: ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, గిరిజన చట్టాలను కచ్చితంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవము సందర్భంగా శుక్రవారం ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్రా మిశ్రా, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ లతో కలసి శ్రీ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ముందుగా ఏటూరునాగారంలో ని బస్టాండు నుండి, ఐటిడిఎ వరకు ర్యాలీ కొనసాగింది.అనంతరం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలోని కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం గిరిజన భవన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను కలెక్టర్ ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రాతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అదివాసులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసులు అంటేనే మానవత్వం అని, తాను చదువుకున్న సమయంలో ఆదివాసి చట్టాలు గూర్చి పూర్తిగా తెలుసుకోవడం జరిగిందని అన్నారు. గిరిజనులు తమ సాంప్రదాయా లను కాపాడుకుంటూ గిరిజన చట్టాలపై అవగాహన కల్పించు కోవాలని సూచించారు. గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసిందని దీని ద్వారా గిరిజనులకు అందవలసిన పథకాలను అర్హులైన వారికి అందించడం జరుగుతుందని వివరించారు. వంద శాతం అన్ని పథకాలను అమలు చేస్తున్నామని, గిరిజన యువతి యువకులలో నైపుణ్యం పెంపొందించు కోవడానికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని, రానున్న రోజులలో ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా మాట్లాడుతూ, తాను బాధ్యతలు చేపట్టిన అనంతరం ఐటిడిఏ పరిధిలోని అన్ని ఆదివాసి గిరిజన గ్రామాలను సందర్శించి ఆయా ప్రాంతాల్లోని వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని, గిరిజనులు పరిష్కరించడానికి కృషి చేస్తున్న అని అన్నారు. రానున్న నెల రోజుల కాలంలో ఐటీడీఏ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని, తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివాసి గిరిజనులు సహకరిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఐటిడిఏ అధికారులు సిబ్బంది తనకు పూర్తిస్థాయిలో సహకరిస్తు న్నారని తెలిపారు.ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ,మీ అందరికీ న్యాయం చేయడానికి ఏదైనా సమస్య ఉంటే, మీ అందరూ వెంటనే పోలీస్ లకు సంప్రదించ వచ్చని, లేదా పోలీస్ స్టేషన్ కు నేరుగా వచ్చి కలిసినచో నేను కచ్చితంగా న్యాయం చేయడా నికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు చేసిన ఆదివాసి నృత్యం అందరికీ ఆకట్టు కున్నాయి.వేదిక పై కలెక్టర్, పి. ఓ. విద్యార్థిని లతో కలసి నృత్యం చేశారు.నాయకపోడు ఆదివాసి సంప్రదాయాల తొ లక్ష్మి దేవరాయ వేదిక ఆసిన్నమైనది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే. సత్యా పాల్ రెడ్డి, ఆదివాస సంఘ నాయకులు పట్నం ఉపేందర్, పొదం బాబు, చింత కృష్ణ, పులస బాలు, మైపతి సంతోష్, పోడి రత్నం, గొప్ప వీరయ్య, ఈ ఈ వీరభద్రమ్, డి. డి. పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, ఎంపి డి ఓ లు, తహసీల్దార్లు, పీసా కోఆర్డినేటర్ ప్రభాకర్, మహిళలు,విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి చట్టాలన్నీ అమలు చేయాలి

పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చేల రంగారెడ్డి
ప్రజా గొంతుక ఆగస్టు 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా దమ్మపేట లోని స్థానిక మార్కెట్ యార్డులో కాకా వెంకటేష్ అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చేల రంగారెడ్డి మాట్లాడుతూ.ప్రపంచంలోని అనేక దేశాల్లోని ఆదివాసీలు జరిపిన పోరాటాల ఫలితంగా ఐక్యరాజ్యసమితి దృష్టి సారించింది అని 1994 ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరపాలని నిర్ణయించిందని అన్నారు ఇందులో భారతదేశం కూడా భాగస్వామిగా ఉన్నదని ఆదివాసీలు అభివృద్ధికి సంక్షేమానికి రక్షణకు కృషి చేయాలని నిర్ణయించిందని అన్నారు కానీ భారత్తో సహా ఏ దేశం సరిగ్గా అమలు చేయలేదని పైగా ప్రపంచీకరణ విధానాలు అమలుకు పూనుకున్న భారతదేశం పూర్తిగా ఆదివాసీలకు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు రాజ్యాంగం కల్పించిన హక్కులను ఆదివాసి చట్టాల అమలు నిరాకరిస్తుందని వారన్నారు అదే దారిలో రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయని దీనివలన ఆదివాసీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సాంస్కృతికంగా వెనకబడి పోతున్నారని అన్నారు ఆదివాసి ప్రజలందరూ రద్దవుతున్న తమ హక్కుల రక్షణ కోసం సమైక్యంగా పాలకులపై పోరాడి రక్షించుకోవాలని సాగులో ఉన్న పోడు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలని,సాగుదారులపై అటవీ అధికారుల దాడులు,దౌర్జన్యాలు ఆపాలని,రద్దయిన మూడవ నెంబర్ జీవోను పునరుద్ధరించాలని ఆదివాసి చట్టాలన్నీ అమలు చేయాలని ఏజెన్సీ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి అవసరమైనన్ని నిధులు కేటాయించి,అవినీతికి ఆస్కారం లేకుండా కృషి చేయాలని, విద్య, వైద్యం ఉపాధి, సాగునీటి కల్పనకు, రక్షిత మంచినీటి సౌకర్యం,రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము,వగ్గేలప్రసాదు తామా రాముడు, పండూరి వీరబాబు,తెల్లం నాగేష్,నాగరాజు,వరలక్ష్మి, బొగ్గ%శీ% రాము,మారమ్మ, రోకోల అనిల్ కుమార్,సంధ్య,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలకు సన్నద్ధం కావాలి :: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.




ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు ఆగస్టు 9:రాబోవు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, గ్రామ పంచాయి తిల సెక్రటరీలు, ఈ–పంచాయతీ ఆపరేటర్లకు గ్రామపంచాయతీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితాను రూపొందించడం పట్ల ఎన్నికలు నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో రూపొందించిన ఓటరు జాబితా ఆధారంగా గ్రామపంచాయతీ ఓటర్ లిస్టు తయారు చేయడం జరుగుతుందని, ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్ టి – పోల్ లో గ్రామపంచాయతీ ఓటర్ జాబితా నుండి వార్డుల వారిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఎన్నికలు విధులు నిర్వహించనున్న ప్రతి ఒక్కరు ఎలెక్షన్ పనులను నిబద్ధతతో, ప్రణాళిక బద్ధంగా చేసేందుకు పూర్తి అవగాహన పెంపొందించు కోవాలని, ఎట్టి పరిస్థితులలో పొరపాట్లు జరగకుండా టీ –పోల్ లో ఓటర్ లిస్ట్ మెర్జింగ్ జాగ్రత్తగా చేయాలనీ, నిర్లక్ష్యం వహిస్తే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి సంపత్ రావు, అన్ని మండలాల ప్రత్యేక అధి కారులు, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, గ్రామ పంచాయతీల కార్యదర్శిలు ఈ – పంచాయతీ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమంలో పాల్గొన్న - ప్రభుత్వ విప్ బీర్ల



ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ యాదగిరిగుట్ట

మండలంలోని సైదాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమంలో శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ముందుగా వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. గ్రామం పారిశుధ్యం పట్ల చిత్తశుద్ధితో ఉండి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు.గ్రామంలో సాగు తాగు నీరు సరఫరా కోసం ట్యాంకులను ఏర్పాటు చేయడం క్లోరినేషన్ చేపట్టడం జరిగిందని,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణ పట్ల కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ మహంకాళమ్మ శ్రీ ముత్యాలమ్మ శివలింగ నంది నాగ ప్రతిష్ట మహోత్సవ కరపత్ర ఆవిష్కరణ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ మహంకాలమ్మ శ్రీ ముత్యాలమ్మ శివలింగ నంది నాగ ప్రతిష్ట మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాశం సంజయ్ బాబు పాశం రఘుపతి ఆకుల ధర్మయ్య నందగిరి వెంకటేశం నందగిరి భీమయ్య మునుకుంట్ల మల్లేశం గౌడ్ కానుగు శేఖర్ కుదుముల బస్వారెడ్డి మన్యం శంకర్ గ్రామ పెద్దలు ఒకటో వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్ ఆకుల ఇంద్రసేనారెడ్డి కానుగు బాలరాజు దుబ్బాక శ్రీనివాస్ రెడ్డి రాచకొండ శంకరాచారి ఎర్ర భుజంగం దుబ్బాక ఆకాష్ రెడ్డి ఊదరి వెంకటేశ్ మహాజన్ గుండెబోయిన ఐలయ్య యాదవ్ నూనె వినోద పెద్దిరెడ్డి చెన్నయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# యుద్ధ ప్రాతిపదికన డిండి ఎత్తిపోతల పథకం రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ ఆమోదించి పనులు పూర్తిచేయా

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//




ఇప్పటికే చాలా ఆలస్యం జరిగింది ఇక ఊరుకునేది లేదు ప్రాజెక్టు పూర్తయ్యే వరకు ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వమునిర్లక్ష్యం చేస్తే ప్రజా పోరాటాలకు సిద్ధం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిడిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ఆమోదించకుండా కావాలనే గత ప్రభుత్వం 8 సంవత్సరాలుగా పెండింగ్లో పెట్టిందని,ఈ ప్రభుత్వం అయినా ప్రత్యేక శ్రద్ధచూపి డీపీ ఆర్ ను ఆమోదించి, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టును పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పెద్ద గడియారం చౌరస్తాలో డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదింప చేయాలని, కావలసిన నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2015 లో పథకం ప్రారంభమైతే నీటి వరకు కనీసం డిపిఆర్ ఆమోదించలేదని, పర్యావరణ అనుమతులు కూడా తీసుకోలేదని ఆరోపించారు. 27 కిలోమీటర్ల టన్నెల్ తోవాల్సి ఉన్న ఆ విషయంలో కూడా ఎటువంటి ప్రతిపాదన సాంక్షన్ కాలేదు అన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైన సమస్య పరిష్కరించేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిజర్వాయర్ను మొదటి నుండి చివరి వరకు పరిశీలించడం జరిగిందని, ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, జిల్లాలోని ఇద్దరు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి,మాజీ మంత్రి జానారెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు.వారంతా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రాజెక్టును పూర్తయ్య వరకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు నుండి 500 గ్రామాలకు త్రాగునీరు, 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు ఇది జిల్లాకు ప్రాణం అన్నారు. ఇది 4 నియోజకవర్గాల రైతాంగానికి ఉపయోగపడేదని ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ఊరుకునే ప్రసక్తి లేదని, పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేస్తామని, ప్రజలందని కలుపుకొని పోయి పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహిస్తామని, మరొకసారి ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్తామని తెలిపారు.ప్రాజెక్టు పూర్తయ్య వరకు మేము నిద్రపోమని ప్రభుత్వాన్ని నిద్రపోనిచ్చే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. రిటైర్డ్ ఇంజినీర్ ఇంద్రసేనారెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకం ఎందుకు పెండింగ్లో ఉందో జిల్లా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ ప్రభుత్వానికి హెచ్చరిక చేయడమే ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇప్పటికే ఎస్ ఎల్ బి సి, మూసి ప్రాజెక్టులను సందర్శించామని తెలిపారు. మూసీ ప్రాజెక్టు కాలువలు పడుకో పోయి దుర్గంధం వెదజల్లుతుందని దానికి కావలసిన మరమత్తులు వెంటనే చేపట్టాలని, పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోనే ఫ్లోరైడ్ ప్రాంతంగా గుర్తింపు పొందిన మునుగోడు కు చెందిన అంశాల స్వామికి రెండు నిమిషాల సమయానికి కేటాయిస్తామని చెప్పిన అప్పటి ప్రధాని వాజ్పేయి అరగంట సమయాన్ని వెచ్చించి భావోద్వేగానికి గురయ్యారని గుర్తు చేశారు. ఈ పరిస్థితులు జిల్లా నుండి పోవాలంటే డిండి ఎత్తిపోతల పథకం అమల్లోకి రావాలని సత్వరమే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు గత 2015 జూన్ 10వ తేదీన జీవో ఇచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల్లో దాటకముందే డిండి ఎత్తిపోతల పథకముకు మరో జీవో జారీ చేశారని చెప్పారు. కానీ కీలకమైన పనులు చేయలేదని దీంతో నల్లగొండ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. దీనికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అనే విషయాన్ని చెప్పక తప్పదని జిల్లా ప్రజలు అన్ని పార్టీల నాయకులు ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నాయని అన్నారు. సింగరాయపల్లి, గొట్టముక్కల,చింతపల్లి, శివన్నగూడెం తదితర ప్రాజెక్టులకు నిర్మాణానికి డబ్బులు కేటాయించలేదని ఆరోపించారు.ప్రాజెక్టుకు మొండెం మాత్రమే ఉందని కాలువలు లేవని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సిస్టం లేదని నీళ్లు ఎక్కడి నుండి వస్తాయి చెప్పలేదని పేర్కొన్నారు. ప్రాజెక్టులు చెరువులు రిజర్వాయర్లు పూర్తయిన వాటి వల్ల ఉపయోగం లేదని అన్నారు. నాగార్జునసాగర్ ఎస్ఎల్బీసీ దిండి ప్రాజెక్టులు వస్తే జిల్లా సస్య స్వామలం అవుతుందని పేర్కొన్నారు.ఆరు నెలల లోపు డి పి ఆర్ ఫైనల్ చేసి ప్రజల్లో ఉన్న ఆందోళన తొలగించాలని పూర్తిస్థాయి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.ఈ సదస్సులో బొంతల చంద్రారెడ్డి,నారి ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం,సిహెచ్ లక్ష్మినారాయణ, దోనూరు నర్సిరెడ్డి,దొడ యాదీరెడ్డి, మహ్మద్ సలీం, కంబాలపల్లి ఆనంద్, నల్లా వెంకటయ్య, నాంపల్లి చంద్రమౌళి, కర్నాటి మల్లేశం,చాపల మారయ్య,అవిశెట్టి శంకరయ్య,జిట్ట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## “సేవాలాల్ సేన భద్రాద్రి జిల్లా సదస్సు”



“అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలో సేవాలాల్ సేన భారీ ర్యాలీ”

“సేవాలాల్ ఉద్యోగ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల నియామకం”భద్రాద్రి కొత్తగూడెం/ప్రజా గొంతుక న్యూస్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవాలాల్ సేన జిల్లా సదస్సును స్థానిక కొత్తగూడెంలో ఉర్దూగర్ నందు నిర్వహించినారు ఈ సందర్భంగా సేవాలాల్ ఉద్యోగ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా మాలోత్ పూల్ సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జాటోత్ భాస్కర్ నాయక్ ను సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ భూక్య సంజీవ్ నాయక్ నియమించారు. ఈ కార్యక్రమానికి ముందుగా రైల్వే స్టేషన్ నుంచి గణేష్ టెంపుల్ వరకు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ సందర్భంగా భారీ ర్యాలీని నిర్వహించినారు. ఈ సందర్భంగా కొత్తగా నియామకం అయినటువంటి సేవాలాల్ ఉద్యోగ సేన భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మాపై ఉంచిన నమ్మకాన్ని సంఘ ఐక్యతని సంఘ బాధ్యతని జిల్లాలోని ఉద్యోగ సమస్యలను సంక్షేమాన్ని తూచా తప్పకుండా సాధించే విధంగా బాధ్యతలు నిర్వహిస్తామని వారు ఒక ప్రకటనలో తెలిపారు. మరియు మాపై నమ్మకాన్ని ఉంచి బాధ్యతలు ఇచ్చినందుకు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్ కు సేవలాల్ సేన టీంకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ సైదా నాయక్, టి టి ఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు భానోత్ రాములు నాయక్ ,సేవాలాల్ రైతు సేన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్, జిల్లా అధ్యక్షులు శివ నాయక్, రాష్ట్ర నాయకులు బాలకృష్ణ చౌహన్, హుస్సేన్ నాయక్, బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధినీ మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన కావటి పద్మ , నరసింహ గత సంవత్సరం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం వైద్యం చేయించుకోవడానికి లక్ష రూపాయలు ఖర్చు కాగా ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా అట్టి దరఖాస్తు పెండింగ్ లో ఉండగా తాజా మాజీ సర్పంచ్ ఎర్ర గీత విఠల్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకొని పోవడంతో ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60 వేల రూపాయల చెక్కును మంజూరు చేయించారు . మా సమస్యలు చెప్పగానే వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా , తాజా మాజీ సర్పంచ్ ఎర్ర గీత విఠల్ రెడ్డి , మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి , తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యం.

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) ఆగస్టు 9 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాలు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో పలు కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా లక్ష్మీదేవి పల్లి మండలం అశోక్ నగర్ కాలనీలో సుమారు కోటి 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న సైడ్ కాలువ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుకుంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టామని అన్నారు.అనంతరం అటవీశాఖ వారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా లక్ష్మీదేవి పల్లి మండలం చాటకొండ బీట్ లో స్వచ్ఛతనం - పచ్చదనం ముగింపు లో భాగంగా వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తర్వాత వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ వన మహోత్సవ లక్ష్యాలని అందరూ సాధించాలని తెలిపారు. కొత్తగా పోడు వ్యవసాయం ఎవరు చేపట్టరాదని చేపట్టిన యెడల చర్యలు తప్పవని తెలిపారు. పోడు వ్యవసాయం చేసే రైతులకు అటవీ శాఖ అధికారులు జామాయిల్ పెంపకం తదితర పంటలపై అవగాహన కల్పించాలని అన్నారు. అటవీ శాఖ అధికారులు పోడు వ్యవసాయం నిర్వహిస్తున్న గిరిజనులతో స్నేహభావంగా ఉండాలని అన్నారు. గత సంవత్సరం గిరిజనుల దాడిలో మరణించిన శ్రీనివాస్ రేంజర్ కుటుంబ సభ్యులకు 500 గజాల ఇంటి స్థలం పట్టాని రెవెన్యూ మంత్రిగా త్వరలో అందజేస్తామని తెలిపారు.పాల్వంచ మండలంలో సుమారు 50 లక్షల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును ప్రారంభించారు. ఈ టెన్నిస్ కోర్టులో 70 నుంచి 80 మంది నిత్యం శిక్షణ పొందేలా రూపొందించారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారులతో కలసి టెన్నిస్ ఆడారు. ఖేలో ఇండియా లో భాగంగా ఆర్చరీ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. క్రీడాకారులతో మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. అనంతరం క్రీడా ప్రాంగణంలోమొక్కను నాటారు.జిల్లా ఐ డి ఓ సి కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా) ద్వారా గ్రూప్ యాక్టివిటీ కింద ఓం సాయిరాం మహిళా సంఘం, వినాయక పేద ప్రాంత సమాఖ్య భరతమాత పట్టణ సమాఖ్య కొత్తగూడెం మున్సిపాలిటీ వారు 6,00,000 రూపాయల బ్యాంకు రుణ సహాయంతో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంతో పాటు వారికి ఋణ సదుపాయాలు అందించి వివిద ఆదాయాబివృద్ధి కార్యక్రమం చేపట్టుటకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగింది అని అన్నారు. మహిళా సాదికారతను సాధించుటకు రాబోయే 5 సంవత్సరాలలో చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం పనిలో శిక్షణ ప్యాకింగ్ మరియు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్స్ ను నెలకొల్పడం మిని ఇండస్ట్రియల్ పార్క్, వడ్డీ రుణాలు, లోన్స్, మరియు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయుట ద్వారా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు.గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో వారికి కావాల్సిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అక్క చెల్లెమ్మలందరు ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు.కొత్తగూడెం లో మొత్తం 5 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో మొదటి క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ రకాల ఆహార పదార్థాలతో క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్‌లలో ఆహారం అమ్మ చేతి వంటలా ఉండాలన్నారు. నాణ్యతకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ డి ఓ విద్యా చందన, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మరియు పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి,జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, మెప్మా డీఎంసీ రాజేష్, మహిళా సంఘ సభ్యులు, క్రీడాకారులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కొమరం భీమ్ విగ్రహ ఏర్పాటుకు కృషి



దుమ్ముగూడెం తాసిల్దార్ ఎం. అశోక్ కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో కొమరం భీం విగ్రహ ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని దుమ్ముగూడెం మండల తాసిల్దార్ ఎం. అశోక్ కుమార్ హామీ ఇచ్చారు. శుక్రవారం ములకపాడు క్రీడా ప్రాంగణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి ఐక్య కార్యచరణ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తో పాటుగా గిర్దావర్లు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో కుంకుమార్చన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో మహిళా భక్తులచే ప్రత్యేకంగా కాశీ నుండి తెప్పించిన శ్రీ యంత్రాల పైన కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది లలితా సహస్రనాం పారాయణం మరియు మహాలక్ష్మి అష్టోత్తర శతనామావళి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## జవహర్ నగర్ లో నవగ్రహాల పునః ప్రతిష్ట విగ్రహ మహోత్సవం

ప్రజాగొంతుక న్యూస్ ఆగస్టు 09, జవహర్ నగర్ ప్రతినిధి.



జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో సీతా రామాంజనేయ స్వామి దేవాలయం నందు శివలింగయ్య నవగ్రహాల పునః ప్రతిష్ట విగ్రహ మహోత్సవం కార్యక్రమానికి విచ్చేసినటువంటి మైనంపల్లి హనుమంతరావు, నక్క ప్రభాకర్ గౌడ్ ని స్వాగతం పలికిన దొంతగాని కోటేష్ గౌడ్ అనంతరం స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్ వేణు, లలిత యాదవ్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ గౌడ్, బల్లి శ్రీనివాస్, మనోధర్ రెడ్డి స్థానిక నాయకులు, గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న - ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ ఆత్మకూరు

మండలంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా రాయపల్లి గ్రామంలో గౌడ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు.అనంతరం ఖప్రాయపల్లి గ్రామంలో శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు.సారగండ్ల గూడెం గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఆయా గ్రామల్లో స్వచ్ఛధనం,పచ్చధనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు,పారిశుద్ధ్యపనులు గ్రామంలో సక్రమంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు ,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో విఫలం చెందిందని పరిపాలన ప్రారంభం కాలేదని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.సూర్యాపేట కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి తో సహా ఏ ఒక్క మంత్రికి రాష్ట్రం పట్ల చిత్తశుద్ధి , బాధ్యత లేదని ఆక్షేపించారు. జల్సాల కోసం మంత్రులు పర్యటనలు చేస్తున్నారని,హామీలు నెరవేర్చలేక సబ్ కమిటీ ల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణా కి జీవధార ఎప్పటికైనా కాళేశ్వరమే,అందుకే కేసీఆర్ కాళేశ్వరం కట్టాడని ప్రాజెక్టులపై లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని,రాష్ట్రములో ఒక్క ఎకరం పంట ఎండినా కూడా ప్రభుత్వానిదే బాధ్యత అని విద్యుత్ సక్రమంగా సరఫరా కావడం లేదని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వానికి రైతుల పట్ల ఎం మాత్రం చిత్తశుద్ధి ఉన్న కాళేశ్వరం పంపులు ప్రారంభించాలని,సుంకిశాల నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్ పై ఉప ముఖ్యమంత్రి అవగాహన లేకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని, సుంకిశాల విషయంలో నిర్మాణ సంస్థ బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేసే జి.ఓ నెంబర్ 33 ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై, వి, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, సూర్యాపేట మాజీ జడ్పిటిసి జీడి బిక్షం, చివ్వెంల వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మారి పెద్ది శ్రీనివాస్ గౌడ్, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్ భాషా, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాల సైదులు గౌడ్, యుగంధర్, నరసింహారావు, తదితరులు ఉన్నారు.

# నిందితులకు శిక్ష పడటం లో కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనది. సీ పీ.

భాదితులకు న్యాయం జరిగేలా, పోలీస్ పై నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్కరు పనిచేయాలని ,





కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమీషనరేట్ లో సిపి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ , కోర్టు కానిస్టేబుల్ కోర్టు కేలండర్ తయారు చేసుకోవాలని, నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్, పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. కోర్ట్, వారెంట్స్ , సమన్ లు, ఎంసీఎస్ వర్టికల్స్ గురించి పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న కోర్ట్ కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్.బి.డబ్లూ.(నాన్ బేలబుల్ వారెంటులను) క్రమం తప్పకుండా అమలు పరిచి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, నేర రహిత సమాజముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బంది శ్రమించాలని, ఇందుకోసం ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ, బాధ్యత తీసుకోవాలని సూచించారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కోర్ట్ క్యాలెండర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని మరియు కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో ( కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్) లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు. భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు.అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్,స్ఎపెషల్ఆ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు , ఎసిపి ప్రతాప్,సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి ,పెద్దపల్లి,మంచిర్యాల జోన్ ల కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ప్రారంభించిన : పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

ఆదివాసుల ఆనంద హేల.సాంప్రదాయ వాయిద్యాలతో గిరిజనుల నృత్యాలు.
దింసా పై డ్యాన్స్ చేసిన ఎమ్మెల్యే బాలరాజు, కలెక్టర్, జాయింట్ కలెక్టర్.(ప్రజా గొంతుక న్యూస్ పోలవరం).





పోలవరం నియోజకవర్గం లోని కేఆర్ పురం ఐటిడిఏ వై టి సి సెంటర్లో గుస్సాడీ, దింసా,నృత్యాలతో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కలెక్టర్ వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి, ఐటీడీఏ పీవో శ్రీను కుమార్, మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొరగం శ్రీనివాస్, హాజరయ్యారు. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్,జాయింట్ కలెక్టర్, గిరిజన సాంప్రదాయ దింసా నృత్యంతో అందరినీ అలరించారు. ఆదివాసీలతో సరదాగా కలిసిపోయి కుటుంబ సభ్యులుగా వారికి చేరువయ్యే ప్రయత్నం చేశారు. అనంతరం కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ విద్య అభివృద్ధికి పునాది, తాను ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చానని, విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మి ఉన్నత విద్యను లక్ష్యంగా చేసుకొని ఐఏఎస్ సాధించానన్నారు. విద్య ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రెండు సంవత్సరాలలో గిరిజన ప్రాంతాలను కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తానన్నారు. గిరిజన ప్రాంతాలలో రోడ్లు, త్రాగునీరు, విద్య ,వైద్యం వంటి అన్ని రంగాలలో అభివృద్ధి బాటలు పట్టిస్తానన్నారు. గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలు చేసి వారి జీవితాలలో వెలుగు నింపుతానన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ పి ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు గిరిజనులు కల్లాకపటం తెలియని కల్మషం లేని అమాయకులని వారికి కొంత సాయం చేస్తేనే జీవితాంతం గుర్తుంచుకొని గుండెల్లో నిలుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో కే అద్దయ్య, డీఎస్పీ సురేష్ కుమార్ రెడ్డి,జిల్లా పరిషత్ సీఈవో కే సుబ్బారావు, డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, రాష్ట్ర జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఏలూరు జిల్లా జనసేన పార్టీ ప్రెసిడెంట్ నారా శేషు, జనసేన ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, కార్యదర్శి గడ్డం మునుగు రవి, ఆదివాసి జేఏసీ అధ్యక్షులు మొడియం శ్రీనివాసరావు, ఐటీడీఏ అన్ని డిపార్ట్మెంట్ అధికారులు కూటమి ప్రెసిడెంట్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జి,జగదీశ్ రెడ్డి సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. గత పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు విద్యుత్ నుసరఫరా చేయడంలో రైతు బీమా, రైతు భరోసా విషయం లో ఎలాంటి సమస్యలు తలెత్తినా వాటిని అధిగమించి అమలు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతుందని దుయ్యబట్టారు. పూర్తిస్థాయిలో రైతులకు రైతును రుణ మాఫీ ని చేయలేదని ఆక్షేపించారు. రైతు భరోసా ఇంతవరకు ఇవ్వడం లేదని విద్యుత్తు అప్రకటితో కోతతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు భరోసాని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై, వి, సూర్యాపేట మాజీ జడ్పిటిసి జీడి బిక్షం, చివ్వెంల వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, కౌన్సిలర్ లు భాషా, ఆకుల కవిత లవకుశ, తదితరులు పాల్గొన్నారు

# ముత్యాలమ్మ దేవాలయం ముఖ ద్వారం నిర్మాణం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ముత్యాలమ్మ దేవాలయం ఆర్చ్(ముఖద్వారం) నిర్మాణ దాత చౌటుప్పల్ మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, వారి తండ్రిగారు గోపగోని బుచ్చయ్య గౌడ్, లక్ష్మణ్ గౌడ్ సతీమణి మాజీ వార్డు సభ్యులు గోపగోని సుజాత గార్ల జ్ఞాపకార్థాంగ నిర్మిస్తున్న ఆర్చి ఈరోజు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కమిటీ మరియు చౌటుప్పల్ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# నీటి తొట్టి లో పడి వ్యక్తి మృతి





రేవల్లి:- పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన మూగ లక్ష్మయ్య తండ్రి పేరు పెద్ద ఆలీ సబ్ ప్రమాదవశత్తు హౌస్ లో పడి మరణించాడు ఎస్ ఐ రాము తెలిపిన వివరాల మేరకు మూగ లక్ష్మయ్య మరియు అతని భార్య గత ఐదు నెలల క్రితం రేవల్లి గ్రామానికి చెందిన జానకిరామ్ రెడ్డి తోటలో పనిచేయడానికి వచ్చారు గురువారం మధ్యాహ్నం కల్లుతాగి తాగిన మైకంలో తోటలో ఉన్నటువంటి హౌస్ లో పడి మూగ రాములు మృతి చెందాడు మృతదేహాన్ని రేవల్లి ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి ప్రతిదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు మృతుడి తల్లి చిన్న బాలమ్మ స్థానిక రేవల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాము తెలిపారు

# నూతన అడిషనల్ కమిషనర్ కు శుభాకాంక్షలు

-మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన

-రాజేందర్ రెడ్డి కి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపిన

-అవుట్ సోర్సింగ్ జాయింట్ యాక్షన్ కమిటీ



**వరంగల్, ఆగస్టు 09 (ప్రజా గొంతుక):**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపిన అవుట్ సోర్సింగ్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ.. కార్పొరేషన్ లోని అన్ని విభాగాల ఔట్సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొనే సమస్యలను వివరించడం జరిగింది సమస్యలను విన్న అడిషనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి కమిషనర్ తో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిటీ నాయకులు పుల్ల రమేష్, జన్ను ప్రకాష్, ఓరుగంటి జీవన్ కుమార్, కుమార్, పాశం రవి యాదవ్, మరియు సిపిఎం జిల్లా నాయకుడు సింగారపు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువ నాయకుడి జన్మదిన వేడుకలు

## ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో యువ నాయకుడు జంగిటి సిద్ధులు జన్మదినం సందర్భంగా పలు పార్టీల యువ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా జిల్లా సందీప్, జంగిటి నరేష్, షబ్బీర్, గంధ మల్ల నరేందర్, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, యాకం రెడ్డి, అనిల్, సందీప్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## యువ నాయకుని సన్మానించిన జర్నలిస్టులు

యువ నాయకుడు జంగిటి సిద్ధులు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి శాలువలతో బచ్చన్నపేట (రిజిస్టర్ 272/2023) ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జంగిలి సాయిబాబా, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల మధు కృష్ణ సన్మానించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ లో "పాలీసెట్ 2024 తక్షణ ప్రవేశాలు"

## -వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్




**వరంగల్, ఆగస్టు 09 (ప్రజా గొంతుక):**
పాలిసెట్ -2024 తక్షణ ప్రవేశాలు గవర్నమెంట్ పాలిటెక్నిక్, వరంగల్ నందు 08-08-2024 నుండి దరఖాస్తులు స్వీకరణ ప్రారంబించడం జరిగింది. పాలీసెట్ 2024 ఉత్తీర్ణులై డిప్లొమా ప్రవేశం పొందని విద్యార్థులు మరియు పాలీసెట్ 2024 ఉత్తీర్ణులు కానీ విద్యార్థులు స్పాట్ అడ్మిషన్స్ కు అర్హులు అని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా బైరి ప్రభాకర్ తెలిపారు. గవర్నమెంట్ పాలిటెక్నిక్, వరంగల్ నందు స్పాట్ అడ్మిషన్స్ కొరకు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో 7 సీట్లు ఖాళీగా ఉన్నాయి. అందులో

ఎస్సీ బిజనరల్ బిఓయూ నందు 2 ఖాళీలు,

ఎస్సీ బిగర్ల్స్ బిఓయూ నందు 1 ఖాళీ,

ఎస్టీబిగర్ల్స్ బిఓయూ నందు 1 ఖాళీ,

బీసీ బిఎబిజనరల్ బిఓయూ నందు 1 ఖాళీ,

బీసీ బిబిబిగర్ల్స్ - నందు 1 ఖాళీ, మరియు

బీసీబిడీ బిజనరల్ బిఓయూ నందు 1 ఖాళీ ఉన్నాయని ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్ తెలిపారు. స్పాట్ అడ్మిషన్స్ కొరకు విద్యార్థిని విద్యార్థులు పాలిటెక్నిక్ కళాశాల నందు తేదీ 11-08-2024 లోపు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. దరఖాస్తు చేసుకొన్న విద్యార్థిని విద్యార్థులు తేదీ 12-08-2024 ఉదయం 11:00 గంటలలోపు పాలిటెక్నిక్ కళాశాల నందు హాజరు కావలసి ఉంటుంది. స్పాట్ అడ్మిషన్స్ కొరకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు పాలీసెట్ ర్యాంక్ కార్డు ,ఆధార్ కార్డు , ఎస్ఎస్సి మెమో , 4 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్, మరియు క్యాస్ట్ సర్టిఫికెట్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు ఒక కాపీ జిరాక్స్ సెట్ కూడా తమ వెంట తీసుకోని రావలసి ఉంటుంది. స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థిని విద్యార్థులు వెంటనే కాలేజీ రుసుము 5080/- ఫీజు తో పాటుగా ప్రాసెసింగ్ ఫీజు ఎస్సీ/ఎస్టీ -300/- (పాలీసెట్ క్వాలిఫైడ్ ) /550/- (పాలీసెట్ క్వాలిఫైడ్ కానివారు )

ఇతరులు 600/- (పాలీసెట్ క్వాలిఫైడ్ )/ 1100/- (పాలీసెట్ క్వాలిఫైడ్ కానివారు ) చేలించనవలసి ఉంటుంది. ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ ను కళాశాల నందు ఇవ్వవలసి ఉంటుంది అని, స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రేయింబర్సమెంట్ ఉండదని ప్రిన్సిపాల్, డాక్టర్ బైరి ప్రభాకర్ ఒక ప్రకటన లో తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం

## ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందిన మక్కల కనక లక్ష్మి కుటుంబాన్ని అమురవేణు యూత్ నాయకులతో కలిసి పరామర్శించి ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని సహాయంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా అడగకుండానే ఇంటికి వచ్చి సహాయం అందించిన అముర వేణు కు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ సందర్భంగా గోలకొండ రవి, పద్మ ,మంజుల, కడప రాజు, అజయ్ కుమార్, దొమ్మాట కరుణాకర్, మేకల మహేష్, బెజాడి కర్ణాకర్, పయ్యావుల రాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ జర్నలిస్ట్ గా సేవారత్న అవార్డు

## అందుకున్న గుర్రాల నాగరాజు







## అవార్డు అందజేసిన బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న - హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్

**ప్రజా గొంతుక /యాదాద్రి భువనగిరి/ఆగష్టు 9 :-**

యాదాద్రి భువనగిరి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా మీడియా వృత్తిలో జర్నలిస్ట్ గా కొనసాగుతూ పలు ప్రింట్,అండ్ ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సంస్థల్లో పని చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలపై పలు ప్రత్యేక కథనాలు రాస్తూ , సామాజికంగా, రాజకీయంగా ప్రజలను, యువతని చైతన్య పరుస్తు సేవలు అందిస్తున్నందుకు గాను యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు కి ఉత్తమ జర్నలిస్ట్ గా సేవారత్న అవార్డు (పురస్కారం) లభించింది.ఈ అవార్డు ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్, ఎస్ జే అర్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో హైదారాబాద్ లోని చిక్కడపల్లిలో త్యాగరాయ కళాభవనంలో బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న, హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందనీ , నిజానికి జర్నలిజం వృత్తి అంటేనే కత్తిమీద సాములాంటిదని ఎన్నో ఒడిదోడుకులను నిత్యం ఎదుర్కొంటూ వార్తలు రాయాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు, జర్నలిస్ట్ అంటేనే సరైన వేతనం లేని కలం కార్మికులు వారికి ఇలాంటి అవార్డులతో అయిన గుర్తింపు ఇవ్వడం మా లాంటి ఎందరో జర్నలిస్టుల పనికి దక్కిన గౌరవంగా భావిస్తున్నాను అని అన్నారు. మీడియా రంగ ప్రయాణంలో గతంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలైన న్యూస్ టివి 99, ఎస్ ఎస్ సి న్యూస్ ఛానెల్ , ఎస్ 10, ఇండియన్ హెరాల్డ్,కానుక దినపత్రిక, సామాజిక తెలంగాణ పత్రికలలో ప్రజా సమస్యలపై నిరంతర వార్త రచన ,పలు ప్రత్యేక కథనాలు రాశానని ప్రస్తుతం క్యూ న్యూస్ , శనార్తి తెలంగాణ పత్రికలో కూడా పని చేస్తూ ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నానని తెలిపారు.రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్థానని అన్నారు.ఈ అవార్డులు అందించిన ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ గాయకురాలు లక్ష్మి ప్రసన్న,ఎస్ జే అర్ ఫౌండేషన్ చైర్మన్ లు సినీ నిర్మాతలు సామ శ్రీధర్ గుప్తా,సర్ధార్ పంజాల వెంకటేశ్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగాపురం పద్మ,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి,ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ శానుర్ బాబా,తదితరులు పాల్గొన్నారు

# శివ పంచాక్షరీ జప యజ్ఞం

## ముస్తాబైన కంగ్టి సిద్దేశ్వర ఆలయం!

**ప్రజా గొంతుక న్యూస్**







సంగారెడ్డి జిల్లా కంగ్టిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం.. మినీ కాశీగా పేరొందిన కంగ్టి సిదేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం (ఆగస్ట్ 12) ఒక రోజు జరిగే శివ పంచాక్షరీ జప యజ్ఞం కార్యక్రమానికి ఘనంగా ముస్తాబైంది. ఈ ఉత్సాహంలో భాగంగా ఫసల్ వాది శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం మహేశ్వర శర్మ సిద్ధాంతి గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కార్యక్రమ నిర్వాహకులు దారం సౌమ్య సంజయ్ కుమార్ తెలిపారు. శ్రావణ మాసంలో రెండో సోమవారం జరిగే శివ పంచాక్షరీ జప యజ్ఞం నిర్వహించటం కోసం ఇప్పటికే ప్రాంగణంలో జప యజ్ఞశాల సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు. సోమవారం నిర్వహించే శివ పంచాక్షరి జప యజ్ఞం వేడుకలకు ఇప్పటికే ఆలయం లోపల మామిడి, అరటి తోరణాలతో అలంకరణ చూడముచ్చటగా ఏర్పాటు చేశారు. జప యజ్ఞానికి శివ భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని అంచనావేస్తున్నారు. అలాగే, వర్షాకాలం కావటంతో భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేలా ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున పందిళ్లను ఇప్పటికే సిద్ధం చేశారు. శివ పంచాక్షరి జప యజ్ఞం సోమవారం ఉదయం 10:08 గంటలకు ఉత్సవాలు ప్రారంభించి, వివిధ సంగీత రాగాలతో శివ పంచాక్షరి జపం , శివనామృతం , మహా హారతి , తీర్థప్రసాద వితరణ తదుపరి అన్న ప్రసాద వితరణ ఉండనున్నట్టు నిర్వాహకులు సౌమ్య సంజయ్ కుమార్ తెలిపారు. కావున భక్తులు అందరూ విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదలు స్వీకరించి ఆశీస్సులు పొందగలరాని ఆయన పేర్కొన్నారు.



# యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**



యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బచ్చన్నపేట పట్టణంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ బచ్చన్నపేట పట్టణాధ్యక్షుడు పోచంపల్లి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ జెండాను ఎగరేశారు అనంతరం అనంతరం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశంలో యువజన కాంగ్రెస్ నుండి అనేకమంది దేశ గొప్ప నాయకులుగా అవతరించారని యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ లో ముఖ్య భూమిక పాత్ర పోషించే వ్యవస్థ లాగా తయారయ్యిందని ప్రపంచంలో అతిపెద్ద వ్యవస్థగా అవతరించినది అని యువజన కాంగ్రెస్లో సభ్యులైనందుకు మేమందరం గర్వపడుతున్నామని పేర్కొన్నారు ఇలాగే దేశంలోని రాష్ట్రంలోని యువకులు ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ యొక్క ఐడియాలజిని ఫాలో అయ్యి దేశాన్ని ఒక ఉన్నత శిఖరానికి చేసే ప్రయోగంలో పాలుపంచుకోవాలని వారు పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా పడమటి కేశపూర్ మాజీ సర్పంచ్ గిద్దల రమేష్ బాలకిషన్ గౌడ్, మండల మాజీ అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి, జిల్లా సందీప్ ,జిల్లా రాజయ్య, మహాత్మ చారి ,చెరుకూరి శ్రీనివాస్ ,ఎండి గౌస్, దాచేపల్లి రాజయ్య, గని గౌడ్ , కంఠం కరుణాకర్, గంగరబోయిన మహేందర్, కర్రె నరేష్, అఖిల్ మాల, అభి ,పట్టణ మహిళా అధ్యక్షురాలు నీల కృష్ణవేణి, వేణు వందన తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రేఖను అభినందించిన మంత్రి సీతక్క

**ప్రజా గొంతుక ప్రతినిధి**
**బచ్చన్నపేట మండలం.**



ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా, ఆగస్టు 9న ట్రైబలోగ్రఫీ అనే గిరిజన ఫోటో ప్రదర్శన తెలంగాణ రాష్ట్ర కళా గ్యాలరీలో ప్రారంభమైంది. గిరిజనుల గౌరవార్థం నిర్వహించిన ఈ ప్రదర్శన ఆగస్టు 9 నుంచి 15 వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పంచాయతీ రాజ్, మహిళా సంక్షేమం, బాలల సంక్షేమం మరియు కవితాత్మక అభివృద్ధి శాఖల మంత్రిని మంత్రులు, అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో, బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి రాములు కూతురు రేఖా ఇజ్జగిరి ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. రేఖ తానే స్వయంగా చేతితో తయారు చేసిన గిరిజన మహిళ చిత్రాన్ని సీతక్కకి అందజేశారు. సీతక్క ఆ చిత్రాన్ని ఎంతో ఇష్టపడి, రేఖను అభినందించి, తాను ఆ చిత్రాన్ని ఇంటికి తీసుకెళ్లి తన స్వగృహంలో ఉంచుతానని రేఖతో తెలిపారు. ఈ సందర్భంలో రేఖ ప్రభుత్వ పాఠశాలలకు కళను తీసుకెళ్ళడం మరియు మరిన్ని మహిళలకు కళా అవకాశాలను అందించాలని మంత్రి సీతక్కకు తెలిపారు.